


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# బడుగులకే పట్టం!

## మూడు ఎమ్మెల్సీలూ ఆ వర్గాలకే



టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా
బీటీ నాయుడు, బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ ఖరారు
పొత్తు ధర్మం పాటించిన టీడీపీ
ఐదు స్థానాల్లో జనసేన, బీజేపీకి చెరొకటి
ఒక ఎస్సీ, ఇద్దరు బీసీలకు టీడీపీ టిక్కెట్లు
ఆ వర్గాలపై పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం
ప్రాంతాల మధ్య సమతూకం, మూడు ప్రాంతాల నుంచి ఒక్కొక్కరు ఎంపిక

2

టీటీడీ ఆస్థాన గాయకుడు

2

## గరిమెళ్ల కన్నుమూత

- సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- మంత్రి లోకేష్ సంతాపం



## సెహభాష్.. ఎమ్మెల్యే కోటంరెడ్డి!

- ఒకే రోజు 105 అభివృద్ధి పనులకు శ్రీకారం
- దేశ, రాష్ట్ర చరిత్రలోనే ఇదో అరుదైన ఘట్టం
- సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో అభివృద్ధికే అత్యంత ప్రాధాన్యత
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేకి మంత్రి లోకేష్ అభినందనలు

3





3

## మంత్రి రామానాయుడు సేవలు స్ఫూర్తిదాయకం

- కేంద్రమత్రి శ్రీనివాస్ వర్మ ప్రశంసలు
- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేత
- 700 మందికి రూ.8 లక్షల విలువైన మెటీరియల్ పంపిణీ

రాజ్యాంగంపై, ప్రజల తీర్పుపై గౌరవం లేని..

## జగన్ రాజకీయాల నుంచి తప్పుకోవాలి

- మంత్రి ఆనం ధ్వజం



4

దుబాయ్‌లో టీమిండియా అదరగొట్టింది. పటిష్టమైన న్యూజిలాండ్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి సగర్వంగా ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది. గత ఏడాది టీ 20 వరల్డ్ కప్ గెలిచిన భారత్, రోహిత్ శర్మ సారథ్యంలో వరుసగా రెండో ఐసీసీ ట్రోఫీని గెలుచుకుని కోట్లాది మంది అభిమానులను మురిపించింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన హిట్‌మాన్ రోహిత్ శర్మ (83 బంతుల్లో 76) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ఛేజింగ్‌ను సులభం చేశాడు. మిడిలార్డర్‌లో శ్రేయస్ అయ్యర్ (48), అక్షర్ పటేల్ (29), కేఎల్ రాహుల్ (34) రాణించడంతో టీమిండియా టార్గెట్‌ను సునాయాసంగానే ఛేదించింది. 49వ ఓవర్ చివరి బంతికి రవీంద్ర జడేజా ఫోర్‌తో విక్టరీ షాట్ కొట్టడంతో భారత్ అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి. దుబాయ్ పిచ్ మీద 251 అంటే మంచి స్కోరే. స్పిన్నర్లు చెలరేగే ఈ గ్రౌండ్‌లో ఛేదన అంత ఈజీ కాదు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటిదాకా ఇక్కడ ఆడిన 4 మ్యాచుల్లో భారత్ మూడుసార్లు ఛేజ్ చేసి గెలిచింది. సెమీఫైనల్‌లో ఆసీస్‌పై ఏకంగా 264 పరుగుల ఛేదనలో గెలుపొంది ఫైనల్స్‌కు దూసుకొచ్చింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఇంతకు ముందు 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్త విజేతగా నిలవగా, 2013లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది.

# మనమే ఛాంపియన్స్!


- దుబాయ్‌లో దుమ్మురేపిన టీమిండియా
- హిట్‌మాన్ కెప్టెన్ ఇన్నింగ్స్
- రాణించిన శ్రేయస్, రాహుల్, అక్షర్
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో విజయం
- మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీ కైవసం

12




## దేశానికే గర్వకారణం

- సీఎం చంద్రబాబు



ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన టీమిండియాకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. న్యూజిలాండ్‌ను ఓడించి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న టీమ్ ఇండియా మరోసారి తమ అద్భుతమైన ప్రదర్శనతో దేశం మొత్తాన్ని గర్వపడేలా చేసిందన్నారు. మొక్కవోని పట్టుదల, కృషి, అంకితభావంతో అత్యుత్తమ విజయం సాధించిన జట్టుకు అభినందనలు అని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.

### భారత జట్టుకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో ఉత్కంఠ భరిత పోరులో విజయం సాధించి కోట్లాది మంది భారతీయులకు గర్వకారణంగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు. పోరాట పటిమ, జట్టు సభ్యులు కనబరిచిన ప్రతిభ యావత్ ప్రపంచంలోని క్రీడా ప్రేమికులను అలరించిందని కొనియాడారు.

## అద్భుతమైన విజయం

- మంత్రి లోకేష్



ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో అద్భుతమైన విజయం సాధించిన టీం ఇండియాకు విద్య, ఐటీ శాఖల మంత్రి అభినందనలు తెలియజేశారు. దుబాయ్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని సాధించి దేశాన్ని తలెత్తుకునేలా చేసిందన్నారు. మ్యాచ్‌లో భారత్ ఆటగాళ్లు అద్భుతమై తెగువ, నైపుణ్యం ప్రదర్శించారన్నారు. చివరి వరకు ఆధిపత్యాన్ని కొనసాగించారని కొనియాడారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఛేదనలో ముందుండి నడిపించి దూకుడైన ఇన్నింగ్స్‌తో ఒక చారిత్రాత్మక విజయానికి నాంది పలికాడని మంత్రి లోకేష్ అభినందించారు.

### మంత్రి మండిపల్లి అభినందనలు

ఉత్కంఠ భరిత పోరులో జయకేతనం ఎగురవేసి అఖండమైన విజయం సాధించిన భారత్ జట్టుకు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ –2025 గెలిచిన టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో కివీస్ పై భారత జట్టు విజయం దేశం గర్వించదగ్గ విషయం. టీమిండియా చూపించిన సమష్టి పోరాట పటిమ, జట్టు సభ్యుల ప్రతిభ ఆదర్శం. బౌలింగ్, బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించి విజయం సాధించిన జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారు.



# బడుగులకే పట్టం!

## మూడు ఎమ్మెల్సీలూ ఆ వర్గాలకే

- టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర, బీటీ నాయుడు ఖరారు
- పొత్తు ధర్మం పాటించిన టీడీపీ
- ఐదు స్థానాల్లో జనసేన, బీజేపీకి చెరొకటి
- ఒక ఎస్సీ, ఇద్దరు బీసీలకు టీడీపీ టిక్కెట్లు
- ఆ వర్గాలపై పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం
- ప్రాంతాల మధ్య సమతూకం, మూడు ప్రాంతాలనుంచి ఒక్కొక్కరు ఎంపిక

అమరావతి (చైతన్యరథం): టీడీపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు తీవ్ర కసరత్తు తర్వాత మూడు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. కావలి గ్రీష్మ (ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ)కు అవకాశం కల్పించారు. సోమవారంతో నామినేషన్ గడువు ముగియనుండటంతో ఎంపికైన అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు.

ఎమ్మెల్సీలుగా యనమల రామకృష్ణుడు, పర్చూరి అశోక్‌బాబు, జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు పదవీకాలం ముగియనుండటంతో ఐదు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదుగురిలో బీటీ నాయుడికి మాత్రమే పొడిగింపు లభించింది.

ఎమ్మెల్యే కోటాలో మొత్తం ఐదు స్థానాలకు ఎన్నిక జరగనుండగా.. ఒక స్థానాన్ని ఇప్పటికే మిత్రపక్షం జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరపున కొణిదెల నాగబాబు నామినేషన్ కూడా వేశారు. మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థుల ఎంపికకు చంద్రబాబు కసరత్తు చేస్తున్న క్రమంలో.. బీజేపీకి ఒక స్థానం కేటాయించాలని ఆ పార్టీ పెద్దలు రంగంలోకి దిగారు. ఆశావహుల సంఖ్య భారీగానే ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా బీజేపీకి ఒక స్థానం కేటాయిస్తూ టీడీపీ నిర్ణయం తీసుకుంది.

ఈ సారి బీజేపీకి ఒక సీటు ఇచ్చినందున సర్దుబాటు చేయలేకపోతున్నామని, 2027లో మరోమారు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయిని.. వాటిలో ఛాన్స్ ఇస్తామని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చెప్పమన్నారంటూ ఆశావహులకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వయంగా ఫోన్ చేసి సర్దిచెప్పారు. ఆ కొద్ది సేపటికే పార్టీ అధిష్టానం ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు.. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి కుమార్తె కావలి గ్రీష్మ, అలాగే ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన బీదా రవిచంద్రతోపాటు కర్నూలు జిల్లాకు చెందిన బీటీ నాయుడు పేర్లను ఖరారు చేశారు.

అభ్యర్థుల ఎంపికలో ప్రాంతాల మధ్య సమతూకం పాటించారు. ఉత్తరాంధ్ర నుంచి ఎస్సీ, యువత కోటాలో కావలి గ్రీష్మకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారు. రాయలసీమ నుంచి బీసీ వర్గానికి చెందిన బీటీ నాయుడుకు, కోస్తా జిల్లాల నుంచి బీసీ వర్గానికి చెందిన బీదా రవిచంద్రను ఎంపిక చేశారు. దీంతో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుంచి ముగ్గురిని ఎంపిక చేసినట్లు అయింది.

టీడీపీ ప్రకటించిన 3 ఎమ్మెల్సీ స్థానాలను బడుగు, బలహీన వర్గాలకే కేటాయించింది. వెనకబడిన వర్గాలను ఆది నుంచి ఆదరిస్తున్న టీడీపీ తాజాగా ప్రకటించిన 3 ఎమ్మెల్సీ స్థానాలను కూడా బీసీ, ఎస్సీ వర్గాలకే కేటాయించింది. ఎన్నికలు జరుగుతున్న 5 ఎమ్మెల్సీ స్థానాలకుగాను పొత్తులో భాగంగా రెండు సీట్లు జనసేన, బీజేపీకి కేటాయించగా మిగిలిన 3 సీట్లకు టీడీపీ అభ్యర్థులను ప్రకటించింది. అందులో రెండు బీసీలకు, ఒకటి ఎస్సీకి కేటాయిస్తూ టీడీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. రాయలసీమలోని కర్నూలు జిల్లాకు చెందిన బీసీ సామాజికవర్గ నేత బీటీ నాయుడుకి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. పార్టీలో మొదటి నుంచీ అంటిపెట్టుకుని ఉన్న బీదా రవిచంద్రకు కూడా పార్టీ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించింది. యువతను ప్రోత్సహించడం, మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో ఎస్సీ సామాజికవర్గం నుంచి శ్రీకాకుళానికి చెందిన మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె కావలి గ్రీష్మకు పార్టీ అవకాశం ఇచ్చింది. టీడీపీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికైన ముగ్గురు నేతలూ బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన వారిని బట్టి చూస్తే ఆ వర్గాలకు టీడీపీ ఇస్తున్న ప్రాధాన్యత ఏంటనేది మరోసారి స్పష్టమైంది.

ఈ నెల 20వ తేదీన ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక కూటమిలోని మిత్రపక్షాలైన బీజేపీ, జనసేనకు రెండు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించారు. బీజేపీకి చివరి నిమిషంలో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించారు. ఆ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు అఖండ విజయం అందించారు. కూటమి 164 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. బీజేపీ, జనసేనతో కలిసి వెళుతున్న టీడీపీ అన్ని విషయాల్లోనూ మిత్ర ధర్మం పాటిస్తోంది.

# బడుగుల పార్టీ టీడీపీ



- ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై మంత్రి అచ్చెన్న హర్షం
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): ఎస్సీ, బీసీలకు పదవులు కేటాయించడంలో, ప్రాధాన్యత ఇవ్వడంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటారని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ అంటేనే బీసీల పక్షపాతి అన్నారు. ప్రాంతాలు, సామాజికవర్గాలకు సమన్యాయం చేస్తూ టీడీపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి బీసీల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికైన కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడులకు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీడీపీలో బడుగు, బలహీనవర్గాలకు పెద్దపీట

- ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికే నిదర్శనం : ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులో బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని ఏపీటీడీసీ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కూడా బీసీల పార్టీగా గుర్తింపు పొందింది. ఈ రాష్ట్రంలో బీసీలందరూ కూడా తెలుగుదేశం పార్టీతోనే కలిసి నడుస్తున్నారు. తాజాగా బడుగు, బలహీన వర్గాలకు మూడు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించటమే ఆ వర్గాల పట్ల టీడీపీ చిత్తశుద్ధికి నిదర్శనం. కావలి గ్రీష్మ (ఎస్సీ), బీద రవిచంద్ర (బీసీ), బీటీ నాయుడు (బీసీ), మూడవది గ్రీష్మను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేయటంతో తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందనేది మరోసారి



రుజువైంది. దేశంలోని ఏ పార్టీ ఇవ్వని అవకాశాలను బీసీలకు తెలుగుదేశం పార్టీ కల్పిస్తోంది. తెలుగుదేశం పార్టీ నినాదం బీసీల జీవిత నినాదంగా మారింది. అందుకే రాష్ట్రంలోని బీసీలందరూ కూడా తెలుగుదేశం వెంట నడవాల్సిన ఆవశ్యకత ఉంది. తెలుగుదేశంతోనే బడుగు బలహీనవర్గాల భవిష్యత్తు సురక్షితం. గత ప్రభుత్వ కాలంలో బీసీలపై జరిగిన అన్యాయాలను తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఎత్తి చూపుతూనే ఉంది. బీసీల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. బీసీల సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోంది. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఈ ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపు బీసీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతను మరొకసారి చాటి చెప్పింది. రానున్న రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ బీసీలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని ఆశిస్తున్నాం. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కృషి చేస్తుందని మరోసారి హామీ ఇస్తున్నామని ఒక ప్రకటనలో నూకసాని పేర్కొన్నారు.

## టీటీడీ ఆస్థాన గాయకుడు

# గరిమెళ్ల కన్నుమూత

## సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



- ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన
- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



అమరావతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (76) తిరుపతిలోని తన స్వగృహంలో ఆదివారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 1978 నుండి 2006 వరకు టీటీడీలో ఆస్థాన గాయకుడిగా పనిచేసిన గరిమెళ్ళ 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సంప్రదాయ కర్ణాటక, జానపద, లలిత సంగీతంలోనూ ప్రావీణ్యత కలిగిన గరిమెళ్ల, తిరుమల శ్రీవారి సేవలో తరించారు. తన మధుర గాత్రంతో శ్రీవేంకటేశ్వరుని కృపా కటాక్షాలకు పాత్రుడయ్యారు.. అలాంటి మహనీయుడు మనల్ని వదిలి వెళ్ళడం బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నానంటూ ఆయన కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

***సంగీత ప్రపంచానికి తీరని లోటు: మంత్రి లోకేష్***



తిరుమల, తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ మృతి చెందారన్న వార్త ఎంతో బాధ కలిగించిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. సాంప్రదాయ కర్ణాటక సంగీతం, లలిత సంగీతం, జానపద సంగీతంలో తమదైన ముద్ర వేసిన గరిమెళ్ళ మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటుగా అభివర్ణించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు.

వందలాది అన్నమాచార్య సంకీర్తనలకు స్వర కల్పన చేసిన గరిమెళ్ల.. ప్రముఖ సంగీత విద్వాంసుడిగా ప్రఖ్యాతిగాంచారు. వినరో భాగ్యము విష్ణుకథ, జగడపు చనువుల జాజర, పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు.. లాంటి పలు కీర్తనలకు ఆయనే స్వరాలు సమకూర్చారు. సంప్రదాయ కర్ణాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు. ఈ శుక్రవారమే యాదగిరిగుట్టలోనూ గరిమెళ్ల తన ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. ఇంతలోనే ఆయన మరణవార్త తెలిసి సంగీత ప్రియులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాగా గరిమెళ్ల మృతిపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం సంప్రదాయ సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు.

# సెహభాష్.. ఎమ్మెల్యే కోటంరెడ్డి!



- ఒకే రోజు 105 అభివృద్ధి పనులకు శ్రీకారం
- దేశ, రాష్ట్ర చరిత్రలోనే ఇదో అరుదైన ఘట్టం
- సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో అభివృద్ధికే అత్యంత ప్రాధాన్యత
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేకి మంత్రి లోకేష్ అభినందనలు





అమరావతి (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో ఒకేరోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించటంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. బహుశా దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తుంది అనడానికి ఇదొక ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిగా నిలిచిన ఎమ్మెల్యే కోటంరెడ్డికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

**రికార్డు దిశగా అడుగులు ఇలా..**

కాగా.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కొత్త ఒరవడిని సృష్టించారు. ఆదివారం ఒక్క రోజే 105 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆశీస్సులతోనే ఈ స్థాయిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు. రూరల్ నియోజకవర్గం అత్యధికం సిటీలోనే ఉంటుంది. తన నియోజకవర్గంలో ఉన్న మౌలిక సమస్యలను గుర్తించి.. కొద్దిపాటి ఖర్చుతో అయిపోయే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు కోటంరెడ్డి ఏర్పాట్లు చేసుకుని, ఇలా రెండు, మూడు వందల పనులను గుర్తించారు. నెల్లూరు నగరానికి చెందిన మంత్రి నారాయణతో కలిసి ప్రయత్నించి నిధులు తెచ్చుకున్నారు. ప్రజాభాగస్వామ్యంతోనే పనులు ప్రారంభిస్తున్నారు. తన చుట్టూ తిరిగే వారికి ఏమీ ఉండదని.. ప్రజల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే వారికే గుర్తింపు ఉంటుందని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. దాన్ని కోటంరెడ్డి వంద శాతం ఆచరిస్తున్నారు.

వైసీపీలో ఉండగా చేయలేకపోయిన పనులన్నీ ఎమ్మెల్యే కోటంరెడ్డి ఇప్పుడు వరుసపెట్టి పూర్తి చేయిస్తున్నారు. శంకుస్థాపనలు చేసి ప్రజలను మభ్యపెట్టబోవడం లేదని, ఇప్పుడు మొదలుపెట్టిన పనులన్నీ 60 రోజులలో పూర్తిచేస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు. తనకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు కనుకనే శంకుస్థాపనలు చేసి 60 రోజులలో అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నానని చెప్పారు. అయితే తానేమీ ఇదేదో ఘనకార్యంగా భావించడం లేదని, ప్రజలు తనపై నమ్మకంతో మళ్ళీ గెలిపించారు కనుక వారి ప్రతినిధిగా నియోజకవర్గంలో వారి సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతని ఎమ్మెల్యే కోటంరెడ్డి చెప్పారు.

గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఆ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న కోటంరెడ్డి.. తన నియోజకవర్గంలో చిన్నచిన్న పనులకు కూడా నిధులు మంజూరు చేయడం లేదంటూ, ఓ డ్రైనేజీపై వంతెన కోసం నడుం మేర మురుగు నీటిలో నిలబడి నిరసన తెలిపి సంచలనం సృష్టించారు. అధికారంలో ఉన్నది తన పార్టీనా, ప్రత్యర్థి పార్టీనా.. అన్న తేడా లేకుండా తన నియోజకవర్గంలో అభివృద్ధిపైనే గురిపెట్టి కోటంరెడ్డి సాగుతూ ఉంటారు. ఆదివారం నాటి రికార్డు ప్రారంభోత్సవాల్లోనూ ఆయన తనదైన శైలిని పాటించారు. ఆయా పనులను ఆయన కూటమి పార్టీలకు చెందిన కార్యకర్తలతోనే ప్రారంభింపజేశారు. ఈ చర్యతో అటు అభివృద్ధికే కాకుండా ఇటు పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలకూ కోటంరెడ్డి సమప్రాధాన్యం ఇచ్చారు.

ఈ తరహాలో ఇప్పటిదాకా ఏ ఎమ్మెల్యే కూడా ఇన్నేసి పనులను ఒకే రోజు శంకుస్థాపన చేసిన దాఖలాలు లేవు. అందుకే కోటంరెడ్డిని అభినందిస్తూ మంత్రి లోకేష్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

కూటమిలో చాలా మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు తమ తమ నియోజకవర్గాలలో గుంతలు పడిన రోడ్లకు మరమత్తులు చేయించుకున్నారు.
అవసరమైన చోట కొత్త రోడ్లు వేయించుకున్నారు. తమ తమ నియోజకవర్గాలలో చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న అనేక పనులను చకచకా చేయించుకుంటున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాల్లో ప్రజలకు అవసరమైన చిన్నచిన్న పనులు కూడా చేయించుకోలేక అధికార వైసీపీ ఎమ్మెల్యేల చేతులెత్తేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు జోరుగా పనులు చేయించుకుంటున్నారు. దీన్ని బట్టే జగన్ పాలనకు, ప్రగతి కాముకుడు చంద్రబాబు నాయుడు పాలనకు తేడా అర్థం చేసుకోవచ్చు.

# మంత్రి రామానాయుడు సేవలు స్ఫూర్తిదాయకం

- కేంద్రమత్రి శ్రీనివాస్ వర్మ ప్రశంసలు
- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేత
- 700 మందికి రూ.8 లక్షల విలువైన మెటీరియల్ పంపిణీ
- ప్రభుత్వ విద్య బలోపేతానికి మంత్రి లోకేష్ పలు సంస్కరణలు: మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): ధర్మారావు ఫౌండేషన్ ద్వారా రెండు దశాబ్దాలుగా మంత్రి రామానాయుడు తండ్రి పేరిట చేస్తున్న స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమాలు అభినందనీయమని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. డీఎస్సీ ఉచిత శిక్షణా తరగతుల అభ్యర్థులకు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా మంత్రి రామానాయుడు ఉచితంగా సమకూర్చిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని బి.ఆర్.ఎం.వి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం జరిగింది. గత 36 రోజులుగా శిక్షణ పొందుతున్న 700 మంది అభ్యర్థులకు రూ. 8 లక్షల విలువ గల స్టడీ మెటీరియల్‌ను మంత్రి రామానాయుడు, ఎమ్మెల్సీ బొర్రా గురుమూర్తిలతో కలిసి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ మంత్రి రామానాయుడు స్ఫూర్తితో తన తండ్రి పేరున కూడా ఫౌండేషన్ స్థాపించేందుకు నిర్ణయం తీసుకున్నానన్నారు. సేవా కార్యక్రమాల్లో మొదటగా ధర్మారావు ఫౌండేషన్ ఉచిత డీఎస్సీ కోచింగుకు రూ 5 లక్షలు అందజేస్తానన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ జారీ కాలేదని, దీంతో వేల మంది యువతకు ఉద్యోగ వయస్సు దాటిపోయిందన్నారు. తమ తండ్రికి ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో ఇష్టమని, తన ముగ్గురు సోదరీమణులను బీఈడి చేయించారని, ముగ్గురు ఉపాధ్యాయులేనని చెప్పారు. తాను కూడా బీఈడీ కళాశాలలో అధ్యాపకుడిగా, లైబ్రరీయన్‌గా పనిచేశానని అన్నారు. తామంతా సామాన్య కుటుంబం నుండి వచ్చిన వారమన్నారు. పనిని, సిద్ధాంతాలను నమ్ముకుని ఈ రోజు కేంద్ర మంత్రిగా తాను, రాష్ట్ర మంత్రిగా రామానాయుడు ఉన్నామంటే దేవుడి ఆశీస్సులు, ప్రజలు దీవెనలు ఉండబట్టే సాధ్యమైందని అన్నారు. 30 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించానని, కేంద్రమంత్రి పదవి చేపట్టి మా తండ్రి దగ్గరకి వచ్చేటప్పటికి ఆయన కోమాలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తండ్రిపేరున బ్యాంకులో ఉన్న కొంత సొమ్మును, ఐదు సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా వచ్చే జీతాన్ని ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలకు వినియోగిస్తానని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నికలకు 2 నెలల ముందు 6 వేల టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ ప్రకటించి, అసెంబ్లీ సాక్షిగా తక్కువ పోస్టులను చూపించి యువతను మోసం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపటాక ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి ఐదు సంతకాలలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఒకటని తెలిపారు. మంత్రి రామానాయుడు కష్టాన్ని గుర్తించి డీఎస్సీలో ఎక్కువ ఉపాధ్యాయుల పోస్టులు పాలకొల్లుకు వచ్చేలా యువత రోజుకి 18 గంటలకు పైగా కష్టపడి చదవాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కోరారు.

**విద్యారంగంలో పలు సంస్కరణలు: మంత్రి నిమ్మల**

కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ తన తండ్రి పేరును ఫౌండేషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచన, తొలి సేవా కార్యక్రమం డీఎస్సీ నిర్వహణకు రూ 5 లక్షల రూపాయలు ఇవ్వడం నిరుద్యోగ యువతకు శుభపరిణామం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టణ జనసేన నాయకులు బోణం చినబాబు రూ.1లక్ష రూపాయలు అందజేయటం అభినందనీయ మన్నారు. గత 40 రోజులుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ విజ యవంతంగా జరుగుతోందన్నారు. దేశం మొత్తమ్మీద మన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా నియమకాలు జరుపుతామని నిరుద్యోగ యువతను గత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దగా చేశారన్నారు. టీచర్ల బదిలీల్లో ఎవరి వద్దకు పైరవీలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, రాష్ట్ర చరిత్రలో మొదటిసారి ఉపాధ్యాయులు సీనియారిటీ లిస్టు ప్రకటించబోతున్నామన్నారు. విద్యారంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని, వన్ క్లాస్-వన్ టీచర్ విధానంతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతమయ్యేలా మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక మైన మార్పులు తీసుకొస్తున్నారని తెలిపారు. కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షే మం పట్ల సంతృప్తి చెందడం వల్లనే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు.. కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మంత్రి రామానాయుడు అన్నారు.

**చంద్రబాబు హయాంలోనే టీచర్‌గా: ఎమ్మెల్సీ గోపిమూర్తి**

శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రకటించిన డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించి, ఈ రోజు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యి ప్రజాసేవ చేసుకునే భాగ్యం తనకు కలిగిందన్నారు. వివిధ ప్రాంతాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వటమే కాకుండా అవనిగడ్డ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందివ్వడం మంత్రి నిమ్మల పెద్దమనసుకు నిదర్శనం అన్నారు. బయట కోచింగు సెంటర్లకు వెళ్ళాలంటే వేలాది రూపాయలు ఖర్చు అవుతాయని, మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న కృషిని అర్థం చేసుకుని పాలకొల్లుకు ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు వచ్చేలా యువత కష్టపడి చదివి సాధించాలని బొర్రా గోపిమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, బోనం చినబాబు, యర్రంశెట్టి పద్మారావు, రావూరి సుధ, జక్కంపూడి కుమార్, కర్నేని గౌరునాయుడు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడిశెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, పీతల శ్రీనివాసు, బొప్పన హరికిషోర్, చిట్టూరి సీతారామాంజనేయులు, అధ్యాపకుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై, ప్రజల తీర్పుపై గౌరవం లేని..

# జగన్ రాజకీయాల నుంచి తప్పుకోవాలి

**- మంత్రి ఆనం ధ్వజం**

నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ కార్యకర్తలు భాగస్వాములు కావాలని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని మంత్రి ఆనం నివాసంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఎం సహాయనిధి నుంచి 27 కుటుంబాలకు రూ.48,63,613లు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నామని మంత్రి ఆనం తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని విమర్శించారు. దీనికి సమాధానం చెప్పలేక అసెంబ్లీకి రాకుండా జగన్ పారిపోయారని విమర్శించారు. ఆయన ఇంట్లో కూర్చొని ప్రశ్నలు అడిగితే, అసెంబ్లీలో తాము సమాధానం చెప్పాలా అని నిలదీశారు. ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం చట్టాలు



చేసే, చర్చలు జరిపే గౌరవ సభ అసెంబ్లీ అని చెప్పారు. అలాంటి శాసన సభ అంటే జగన్‌కు కనీస గౌరవం లేదా అని ప్రశ్నించారు. జగన్ తీరుపై వైసీపీలో గెలిచిన మిగిలిన ఎమ్మెల్యేలు మనోవేదన చెందుతున్నారన్నారు. కనీసం వారినైనా సభకు రానివ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత వైసీపీకి లేదన్నారు. ఏపీలో అరాచక వాదులకు తావులేదని చెప్పారు. రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిం చారు. ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా ఘోరంగా ఓడిస్తే.. అసెంబ్లీలో అధికారపక్షా న్ని ఎలా అడుగుతారని మంత్రి ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ మద్దతిచ్చిన అభ్యర్థులని ప్రజలు ఓడగొట్టారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు.

### గవర్నర్‌ను అగౌరవపరిచారు

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌పై అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు అమర్యాదకరంగా ప్రవర్తించా రు. పేపర్లు చించి ఆయనపై విసిరేసి అగౌరవ పరిచారు. గవర్నర్‌కు ఏ రాజకీయ పార్టీతో సంబంధం ఉండదు. వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని జగన్ కోపంగా ఉన్నాడు. జగన్‌కు రాజ్యాంగంపై, ప్రజల తీర్పుపై గౌరవం లేదు. వైసీపీకి రాజకీయ పార్టీగా కొనసాగే నైతిక హక్కు లేదు. జగన్ స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి తప్పుకుంటే మంచిది. లేదంటే ప్రజలే కనీసం ఒక్క సీటు కూడా లేకుండా తగిన శాస్తి చేస్తారని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేశాడు. కూటమి ప్రభుత్వం 20 ఏళ్ల పాలన చేస్తే కూడా ఆంధ్రప్రదేశ్ అప్పులు తీరవు. గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కూడా జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని మంత్రి ఆనం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎంఆర్ఎఫ్.. పేదలకు వరం

**- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



ఒంగోలు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం నాడు తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిఇంటి నుంచి ఒక మహిళా పారిశ్రామికవేత్త

- **మహిళల ఆర్థిక ఉన్నతికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యం**
- **మగువల రక్షణకు శక్తి యాప్ రూపకల్పన**
- **ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు**
- **బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత స్పష్టీకరణ**
- **రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలు జయశ్రీ, మహిళా విభాగం అధ్యక్షురాలు వావిలాల సరళాదేవి ప్రమాణ స్వీకారం**



మంగళగిరి (చైతన్యరథం): మహిళల ఆర్థిక వృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమని గ్రహించిన తమ ప్రభుత్వం వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుందని, ప్రతి ఇంటిని నుంచి ఓ మహిళను పారిశ్రామిక వేత్తగా తయారుచేసేలా పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణమండ పంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షురాలు, మహిళా అధ్యక్షురాలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి దివంగత ఎన్టీఆర్ మాదిరిగానే సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. మహిళలతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలో మొదటి సారిగా మహిళా యూనివర్సిటీని ప్రారంభించారన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తిలో సగ భాగం హక్కు కల్పించారన్నారు. సీఎం చంద్రబాబు సైతం తన పాలనలో మహిళలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. విద్యా, ఉద్యోగావకాశాల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రాజకీయాల్లోనూ వారికి ప్రాధాన్య మిచ్చారన్నారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా భరోసా ఇస్తూ పథకాలు రూపకల్పన చేశారన్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించారు. దీపం పథకానికి శ్రీకారం చూట్టారన్నారు. ప్రస్తుత క్యాబినెట్‌లో ముగ్గురు మహిళలకు కీలక శాఖల బాధ్యతలు అప్పగించార న్నారు. త్వరలో నిర్వహించబోయే మెగా డీఎస్సీలో మహిళలకు టీచర్ పోస్టులు లభించేలా ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభించబోతున్నారు. ఈ కోచింగ్ వల్ల ఇంటి వద్ద ఉండే పరీక్షలకు సన్నద్ధమయ్యే మహిళలకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. మహిళల రక్షణకు సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ, శక్తి యాప్ రూపొందించారన్నారు.

### ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు

ఆడబిడ్డల పట్ల నిర్లక్ష్య ధోరణి, వివక్ష సరికాదని మంత్రి సవిత తెలిపారు. మగ పిల్లలతో సమానంగా ఆడ బిడ్డలకు అన్ని అవకాశలూ కల్పించాలన్నారు. అదే సమయంలో తోటి మహిళలతో గౌరవప్రదంగా మెలిగేలా మగపిల్లలకు సరైన నడవడిక నేర్పాలన్నారు. ఆడ బిడ్డల విద్యను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఎన్ని అవకాశాలు, పథకాలు కల్పించినా ప్రజల నుంచి బాలికా విద్యకు, ఉన్నతికి ప్రోత్సహం ఉంటేనే ఫలితం ఉంటుందన్నారు. రాష్ట్రపతి, కేంద్ర ఆర్థిక మంత్రి, ఐఏఎస్‌లు, ఐపీఎస్ లుగా ఎందరో మహిళలు సత్తా చాటుతున్నారన్నారు.

### క్రీడాకారిణులకు సన్మానం

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ లో సత్తా చాటుతున్న క్రీడాకారిణులను మంత్రి సవిత సన్మానించారు. ఘట్టమనేని సాయిరేవతి, చంద్రిక, ఎస్కే సాదియం అల్మాస్‌ను మంత్రి ఘనంగా సత్కరించారు. ముగ్గురు గర్భిణులకు కూడా శీమంతం నిర్వహించి, నూతన వస్త్రాలు, పండ్లు, స్వీట్లు అందజేశారు. గురుకులాల కార్యదర్శి మాధవీలత మాట్లాడుతూ, పిల్లల పెంపకంలో వివక్ష చూపొద్దన్నారు.

అంతకుముందు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలుగా జయశ్రీ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా వావిలాల సరళాదేవి...మంత్రి సవిత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. వారికి మంత్రి సహా పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, సభ్యులు కుమ్మరి క్రాంతి కుమార్, తిరువీధుల కిరణ్, పాలేపల్లి మహేష్, స్వాతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.







## గిరిజనుల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా

- పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

- అడ్డాపుశీలలో సాగు భూముల పరిశీలన



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మండలంలోని అడ్డాపుశీల గ్రామంలో గిరిజనులు సాగు చేస్తున్న భూములను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదివారం పరిశీలించారు. ఈ ప్రాంతంలో టిడ్కో అధికారులు విద్యుత్ ఉప కేంద్రం నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. దీన్ని నిర్మిస్తే తాము పండిస్తున్న జీడి తోటలు నాశనం అవుతాయని బాధిత గిరిజనులు, దళితులు శనివారం ఎమ్మెల్యే విజయచంద్రుని కలు సుకుని తమ అభ్యర్థన వివరించారు. జీడి తోటల్లో ఉన్న పంట నష్టపోతున్నందున ఈ పంటను పరిశీలించి తమకు ప్రభుత్వం నుంచి తగు నష్టపరిహారం చెల్లించేలా చూసి ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఈ తోటలను సబ్ కలెక్టర్‌తో కలిసి వెళ్లి పరిశీలించారు. అక్కడి బాధిత గిరిజనులు, దళితులతో ఎమ్మెల్యే మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ఎన్టీఆర్ ఆశయాలతో కూటమి పాలన

- టీడీపీతోనే మహిళలకు సముచిత గౌరవం
- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 44వ డివిజన్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- మహిళలకు చీరలు, బియ్యం పంపిణీ





రాజమహేంద్రవరం(చైతన్యరథం): సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి చంద్ర బాబు బడుగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. 44వ డివిజన్‌లో తెలుగు యువత నాయకులు వంజరపు శంకర్ నెలకొల్పిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆద్యుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగువాడి సత్తా ప్రపంచానికి చాటిన మహా నాయకుడని పేర్కొ న్నారు. రూ.2 కే కిలో బియ్యం, పేదలకు పెన్షన్లకు శ్రీకారం చుట్టారని, ఎన్టీఆర్ చూపిన బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వాటిని కొనసాగిస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని చెప్పారు. దీపం పథకంలో మహిళలకు ఉచితం గా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, మే నుంచి తల్లికి వందనం ద్వారా పిల్లలకు రూ.15 వేలు అందచేస్తారని చెప్పారు. రాజమండ్రిలో వైసీపీ నాయకుడు ఎన్నికల ముందు ఓట్ల కోసం హడావిడిగా పట్టాలు ఇచ్చి మోసం చేశాడని విమర్శించారు. తాను మాత్రం త్వరలో కానవరంలోని స్థలంలో పది వేల పట్టాలకు చట్టబద్ధత కల్పించి ఇస్తాన ని హామీ ఇచ్చారు. మహిళలను గౌరవించుకోవాలని అవసరం ఉందని వివరించారు. రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో మహిళల స్వయం ఉపాధికి 801 కుట్టు మిషన్లు మంజూరయ్యాయని, ఐదేళ్లలో 4,000 కుట్టు మిషన్లు మహిళలకు అందచేస్తామని చెప్పారు. అనంతరం మహిళలకు చీరలు, ఐదుగురికి బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ఉపాధ్యక్షుడు ఉప్పులూరి జానకిరామయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి కంటిపూడి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు పాలవలస వీరభద్రం, జవ్వాది విజయలక్ష్మి, పాలవలస బ్రహ్మాజీ, టీడీపీ నాయకులు మళ్ళ వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆలయ మహా కుంభాభిషేకం

**పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్**

చిత్తూరు(చైతన్యరథం): చిత్తూరు జిల్లా ఐరాల మండలం ఈతమాకులపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గణపతి ఆలయ మహా కుంభాభిషేకం మహోత్సవం ఆదివారం శాస్త్రోక్తంగా జరిగింది. పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనం తరం ఆలయంలో నిర్వహించిన మహాగణపతి హోమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గణపతి స్వామి వారి అనుగ్రహంతో గ్రామం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షుడు గిరిధర్‌బాబు, చిత్తూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు గంగారపు హరిబా బు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మేదరమెట్ల మోహన్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ దేవాజీ, పూతలపట్టు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గృహాలకు దరఖాస్తు చేసుకోవాలి : కోళ్ల లలితకుమారి



శృంగవరపుకోట(చైతన్యరథం): ఎస్.కోట నియోజకవర్గం ఐదు మండలాల ప్రజల కు సంబంధించి సొంత స్థలం ఉండి గృహం నిర్మించుకునేందుకు గృహాల మంజూరుకు 2024-25 సంవత్సరానికి పీఎంఏవై యూడీఏ, ఎన్టీఆర్ హౌసింగ్ పథకం గడువు త్వరలో ముగియనుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. లబ్ధిదారులు తమ దరఖాస్తులు త్వరగా సచివాలయంలో సమర్పించవలసిందిగా సూచించారు. అనంతరం పరిశీలించి అర్హులకు మంజూరు చేయడం జరుగతుందని తెలిపారు.

# దివ్యాంగుల అవస్థలు ప్రత్యక్షంగా చూశా

**అందుకోసమే వారికి ట్రై సైకిళ్లు : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



గుడ్లూరు/కందుకూరు(చైతన్యరథం): దివ్యాంగుల అవస్థలను ప్రత్యక్షంగా చూసి ట్రై సైకిళ్లు అందించాలని నిర్ణయించుకున్నట్టు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కందుకూరు నియోజకవర్గం గుడ్లూరులో ఆదివారం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 150 మందికి ఎలక్ట్రికల్ సైకిళ్లు అందజేశారు. ఎంపీ వేమిరెడ్డితో పాటు కందు కూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం తదితరులు హాజరయ్యారు. ట్రై సైకిళ్ల వితరణలో భాగంగా ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లిన ఎంపీ వేమిరెడ్డి వారి బాగోగులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా దివ్యాం గుల అవస్థలను ప్రత్యక్షంగా చూసి ట్రై సైకిళ్లు అందించాలని నిర్ణయించుకున్నట్టు వెల్ల డించారు. నియోజకవర్గంలో దాదాపు 150 మందికి ట్రై సైకిళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా రు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి స్వలాభం ఆశించ కుండా ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభ పరిణామమన్నారు. కందు కూరుపై ఆయన ప్రేమ ఎప్పటికీ ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి రాకతో టీడీపీ బలం పెరిగిందన్నారు.

ఒక మంచి మనిషి సేవా భావం ఉన్న వ్యక్తి జిల్లాకు ఎంపీగా ఉండడం గర్వకారణమని కొనియాడారు. దివి శివరాం మాట్లాడుతూ జిల్లాలో ప్రజాసేవ చేయడంలో వేమిరెడ్డి దంపతులను మించిన వారు లేరన్నారు. ఈ కార్యక్ర మంలో నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షుడు వంశీరెడ్డి, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ హరిబాబు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు వాడి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్, ఎంపీటీసీ చెన్నారెడ్డి వరమ్మ, పార్టీ నాయకులు పువ్వాడి వేణు రావూరి వేణు, రాఘవులు, చిత్తారి మల్లికార్జున, పొట్టేళ్ల మురళి, పిడికిటి వెంకటేశ్వర్లు రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.





### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కోవూరు: కోవూరు నియోజకవర్గంలో 60 మందికి రూ.71.40 లక్షల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. వైద్య చికిత్స కు పేదరికం అడ్డంకి కాకూడదని సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. పేదలు ఆరోగ్య సమస్యలతో బాధపడకుండా సాయమందించడం మా బాధ్యత. ప్రజల సంక్షేమమే మా తొలి ప్రాధాన్యమని వివరించారు.

### త్వరలో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు

కందుకూరు: త్వరలోనే జిల్లావ్యాప్తంగా మహిళలకు శిబిరాలు ఏర్పాటు చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కందుకూరు నియోజకవర్గంలో కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమ్మేళ నంలో ఆయన పాల్గొన్నారు. జీకేఎన్ కాలువ వెడల్పు బాధ్యత తీసుకుంటానని, ప్రజల కు అవసరమైన వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని వివరించారు. నియోజక వర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని.. అందరూ కలిసికట్టుగా ఉంటే మరింతగా ముందుకు వెళ్లగలమని తెలిపారు.

# చింతలపూడి ఎత్తిపోతల కూటమితోనే సాధ్యం

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్



దెందులూరు, (చైతన్యరథం): చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. దెందులూరు మండలం కొట్లంపూడిలో దీపక్ నెక్స్ జెన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు, జాలిపూడిలో నిర్మించిన రజక సంఘం ఫంక్షన్ హాల్, బాబు ఖాన్ గూడెంలో నిర్మించిన ఆలయ ప్రహరీ గోడ, తిమ్మారావుగూడెంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సకాలంలో పర్యావరణ అనుమతులు తీసుకోకపోవడంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిచాయని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న కేసులో క్లియరెన్స్ తీసుకొని, అనుమతులు వచ్చిన వెంటనే చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. మాదేపల్లి కాలువ ద్వారా దెందులూరు మండలంలోని 6 గ్రాముల ప్రజలకు సాగు, తాగునీరు సరఫరా చేయడానికి రూ.78 లక్షలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి అంచనాల నివేదిక పంపినట్లు ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో దెందులూరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సామాజిక సేవలో భాగంగా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్న దీపక్ నెక్స్ జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంను ఎంపీ మహేష్ కుమార్ అభినందించారు. ఆయనకు ఎమ్మెల్యే ప్రభాకర్ తో కలసి శాలువలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

### కొల్లేరు సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా

కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వీలుగా ఈనెల 10వ తేదీ నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు రూరల్ మండలం గుడివాకలంకలో రూ.కోటి వ్యయంతో 5 ఎంవీఏ నుంచి 8 ఎంవీఏ సామర్థ్యం పెంచిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దెందులూరు ఎమ్మెల్యే





చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వంలో కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరి గిందని తెలిపారు.

### బీసీ మహిళా సెమినార్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బీసీల పక్షపాతి కూటమి ప్రభుత్వం అని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 18, 19 తేదీల్లో ఢిల్లీలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం అనుబంధ బీసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగే ఆల్ ఇండియా బీసీ మహిళా సెమినార్ గోడ పత్రికలను ఏలూరు శాంతినగర్‌లోని తన కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. చట్టసభల్లో బీసీలకు కేటాయించిన 33 శాతం రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా కేటాయించాలనే విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఎంపీ తెలిపారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.11.62 లక్షల చెక్కులను ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ పంపిణీ చేశారు. అత్యవసర సమయాల్లో చికిత్స చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.

# ఉదయగిరిని సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- అద్భుతమైన బడ్జెట్‌తో మెట్టప్రాంతానికి మేలు
- అగ్రగామిగా నిలుపుతా: ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- మేకపాటి దుష్ప్రచారం మానుకోవాలని హితవు




వింజమూరు(చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేయ డమే నా లక్ష్యమని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం వింజ మూరు టీడీపీ ప్రధాన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ముఖ్య నాయకులు కూటమి నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అగ్రరాజ్యమైన అమెరికా నుంచి వచ్చింది ఉదయగిరి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకేనని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తున్నానని తెలిపారు. అధికారం చేపట్టిన 9 నెలల కాలంలోనే అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు తయారు చేసుకుంటూ సుమారు 150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. ముఖ్యంగా 143 గ్రామ పంచా యతీలలో రూ.33 కోట్లతో సీసీ రోడ్లు వేశామన్నారు. ఐదు కోట్లు నిధులతో ఉదయగిరి డిగ్రీ కాలేజీ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 30 కోట్లతో కొండాపురం కలిగిరి రోడ్డు ఐదుకోట్లతో చాకలి కొండ రోడ్డు, రూ.9.4 కోట్లతో నిలిచిపోయిన ఉదయగిరి ఆనకట్ట పనులు, మరో ఐదు కోట్లతో అవసరమైన చోట్ల బీటీ రోడ్లు, కోటి రూపాయలతో వేములపాడు నుంచి చిన్నక్రాక కాలువ పూడిక తీత పనులు, నాలుగు కోట్లతో ఉదయ గిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 184 గోకులాలు, ఎంపీ వేమిరెడ్డి నిధుల నుంచి రూ.1.50 కోట్లతో సీసీ రోడ్లు వేసుకోవడం జరిగిందన్నారు. ఎంపీ బీద మస్తాన్ రావు రూ.10 లక్షలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మొత్తం 83 మంది లబ్ధిదారులకు రూ.96 లక్షల చెక్కులను అం దజేయడం జరిగిందన్నారు. వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. త్వరలో ఆరోగ్య శాఖ మంత్రి ద్వారా దాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తుఫానుల ప్రభావంతో పిడుగుపాటుకు గురైన సుమారు 100 ట్రాన్స్ ఫరమ్స్ ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మార్చడం జరిగిందన్నారు. సంక్షేమ వసతి గృహాల కోసం మరో 80 లక్షలు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఈ విధంగా 9 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని క్లుప్తంగా వివరించారు. రాష్ట్ర బడ్జెట్ మెట్ట ప్రాంతానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. లోకేష్ నూతన విద్యా విధానానికి నాంది పలుకు తూ అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీ పిలుపుమేరకు 97 వేల సభ్యత్వాలు 56 శాశ్వత సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆయన హయాంలో ఏం చేశారో ఒకసారి గుర్తు చేసు కోవాలన్నారు. నా మీద ఆరోపణలు చేసే ముందు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. అదేవిధంగా మైనింగ్‌కు ప్రభుత్వం ఇంకా అనుమతులు ఇవ్వలేదని, అలాంటప్పుడు ఇక్కడ మైనింగ్ ఎక్కడ జరుగుతుందని ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ తరలించారని అభూత కల్పనలు ప్రచారం చేస్తున్నారని అగ్రిగోల్డ్ భూములు ఎక్కడ ఉన్నాయో ఎవరికి తెలుసు అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు, ఆ సంస్థకు చెందిన ప్రతినిధులు తన దగ్గరకు రాలేదన్నారు. ఎక్కడ అన్యాయం, అక్రమాలు జరిగినా సహిం చబోనని తెలిపారు. బాధితులకు అండగా నిలుస్తానని తెలిపారు. వైసీపీ నేత ఆస్తులు కాపాడుకోవాలని నాపై నిందలు వేయడం, పార్టీ నాయకులపై అబాండాలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఒక పెద్దమనిషి చేస్తున్న కార్యమే ఇదంతా అని అందరికీ తెలుసునని హితవుపలికారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యను అధిగమించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ఉదయగిరిని అగ్రగామిగా నిలపడమే నా లక్ష్యమన్నారు. కూటమి నేతలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు, జనసేన, బీజేపీ నాయకులు మహిళా నేతలు పాల్గొన్నారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్

### అర్జీలు స్వీకరించిన బీసీ జనార్దన్‌రెడ్డి - సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశం

బనగానపల్లె(చైతన్యరథం): పట్టణంలోని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి క్యాంప్ కార్యాల యంలో ఆదివారం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. నంద్యాల జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వారి నుంచి వినతిపత్రాలను స్వీకరిం చారు. సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించారు. పలువురు నాయకులు, అధికారులు మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు.



# లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు

- మహిళల ఆర్థిక అభివృద్ధికి చంద్రబాబు కృషి
- టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు



రాజంపేట (చైతన్యరథం): లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్య క్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. ఆదివారం పార్లమెంట్ క్యాంప్ కార్యాల యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత రంగం ద్వారా మహిళల కు చేయూతనిస్తూ మహిళా ప్రగతికి ప్రతి జిల్లాకు 60 లక్షలు కేటాయించారని పేర్కొ న్నారు. డ్వాక్రా ఉత్పత్తులను రికార్డు స్థాయిలో విక్రయించారన్నారు. చిన్న తరహా వ్యాపారాలను మహిళలు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ఒప్పందం కుదుర్చుకుని రాపిడుతో మహిళలకు 30 వేల వరకు లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మహిళల చేత అరకు కాపీ అవుట్‌లను ఏర్పాటు చేసి మహిళలు మహారా ణులను చేస్తున్నామని, రూ.17.73 కోట్లతో లక్షకు పైగా అంగన్వాడీ వర్కర్ల గ్రాట్యుటీ అందిస్తున్నామని, ఆశా వర్కర్లకు కూడా గ్రాట్యుటీ అమలు చేశామన్నారు.

విశ్వకర్మ ద్వారా లక్ష రూపాయల రుణం అందించే మహిళలకు ఆర్థికంగా మద్దతుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకలకుమార్, మాజీ మండల అధ్యక్షుడు కోవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ మంచినీరు అందాలన్నదే మా సంకల్పం

**- ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

జగ్గయ్యపేట, (చైతన్యరథం): పట్టణంలోని స్థానిక హెడ్ వాటర్ వర్క్స్‌లో 60 హెచ్‌పీ కొత్త మోటర్‌ను ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మోటర్లు తరచూ మరమ్మతులకు గురవడంతో మంచినీటి సరఫరా



సరిగా అందడం లేదని ఫిర్యాదులు రావడంతో కొత్త 60 హెచ్‌పీ మోటర్‌ను ప్రారంభించామని దీని ద్వారా పట్టణానికి రోజు 30 లక్షల లీటర్ల మంచినీరు అందించే అవకాశం ఉందని, అలాగే గత పాత మోటార్స్‌తో పోలిస్తే ఎక్కువ కెపాసిటీతో, తక్కువ వ్యవధిలోనే ఎక్కువ కుటుంబాలకు నీటి సరఫరా అందజేసే అవకాశం ఉందన్నారు. ఇంతకుముందు 24 గంటలు మోటార్ వేయాల్సిన అవసరం ఉండేదన్నారు. ఇప్పుడు కనీసం రోజుకు ఒక గంట సేపు మోటారుకు విశ్రాంతిని ఇచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త మోటర్, పాత మోటర్లు రెండిటినీ అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి ఇంటికి రోజూ మంచి నీటి సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, కర్ల జోజి, కటికల అనిల్, సయ్యద్ అన్వర్, మెడక కోటేశ్వరరావు, గింజుపల్లి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్మోహన్ మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నా ఇలాకాలో నిరసనలు, ధర్నాలకు తావు లేదు

**విలువైన కామన్ సైట్లు కబ్జాకు గురవుతున్నాయి**

**గన్నవరం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు**

విజయవాడ రూరల్, (చైతన్యరథం): నిరసనలు, ధర్నాలకు గన్నవరం నియోజకవర్గంలో ఆస్కారం లేదని ప్రతి నిమిషం నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ నగర శివారు అంబాపురం పంచాయతీ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీలో కబ్జాకి గురైన 2500 గజాల విలువైన కామన్ స్థలాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరిశీలించారు. అంబాపురం గ్రామస్తులతో కలిసి అంబాపురం పంచాయతీ పరిధిలో కబ్జా కు గురైన కామన్ సైట్ ముందు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని అక్కడికి వచ్చి గ్రామస్తుల్ని సముదాయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగర శివారు ప్రాంతంలో గతంలో వేసిన లేఔట్లలోని కామన్ సైట్లపై కబ్జా రాయుళ్ల కన్ను పడటంతో గన్నవరం నియోజవర్గం విజయవాడ నగరానికి అనుకొని ఉండటంతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయనీ అన్నారు . ఈ సమస్యపై త్వరలో అధికారులతో చర్చించి విలువైన భూములు కబ్జా కాకుండా కాపాడుతానని స్పష్టం చేశారు. వైసిపి హయంలో ఈ కబ్జా ప్రక్రియలు నిరంతరాయంగా కొనసాగాయనీ ఆరోపించారు. ఇటీవల ఓ కబ్జా చేసిన వ్యక్తి ఏకంగా అంబాపురం గ్రామ సర్పంచ్ పై ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడంతో దానిపై పోలీసు ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నాననీ... ఆ విషయం లో పోలీసులను తాను బెదిరించినట్లు కొన్ని మాధ్యమాలు వక్రీకరించి చూపించాయనీ మండిపడ్డారు. పోలీసు అధికారులు కూడా ఒకసారి ఆలోచించి పూర్తి వివరాలతో కేసులు నమోదు చేస్తే బాగుంటుందనీ సూచించారు. నియోజక వర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

# విడదల రజనీకి ఏ పార్టీ సీటిచ్చినా ఓడిస్తాం

## ముదిరాజ్ ప్రముఖుల వ్యాఖ్యలు




చిలకలూరిపేట, (చైతన్యరథం): మాజీ మంత్రి విడదల రజిని అవినీతిపై ముదిరాజ్ కులస్తులు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముదిరాజ్ కమ్యూనిటీ నుండి సీటు తెచ్చుకున్న చిలకలూరిపేట మాజీ మంత్రి విడదల రజిని విచ్చలవిడిగా అవినీతి చేసి రాష్ట్రవ్యాప్తంగా తమ కమ్యూనిటీ పరువు తీసిందని ముదిరాజ్ సంఘం నేతలు విమర్శించారు.

అవినీతి అంటే రజిని, రజిని అంటే అవినీతి అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాజకీయ నాయకుడికి కూడా అంటని మకిలి అంటించుకొని మా కమ్యూనిటీని భ్రష్టు పట్టించిందన్నారు. అన్నా మనం అధికారంలోకి వస్తున్నాం కచ్చితంగా కమ్యూనిటీని ఆదుకుంటాను, అధికారంలో ఉన్నా లేకున్నా కమ్యూనిటీకి అండగా ఉంటానని హామీ ఇచ్చి అడ్రెస్ లేకుండా పోయిందన్నారు. రాబోయే రోజుల్లో విడదల రజనీ కి ఏ పార్టీ వారైనా "B" ఫామ్ ఇచ్చారో మా కమ్యూనిటీ లో ఉన్న పద్దెనిమిది లక్షల మంది ముదిరాజులం ఆమెని ఓడించమని పిలుపునిస్తామన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం ప్రారంభం

యడ్లపాడు, (చైతన్యరథం): యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పుటిగంపు సరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే పుల్లారావు ప్రారంభించారు. విజయవాడ హెచ్‌సీజీ క్యాన్సర్ ఆసుపత్రి, గుంటూరు హెల్త్ కేర్ ఆసుప త్రి, శ్రీకృష్ణ ఫ్రీ మెడికల్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె జబ్బు లు, బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్డియాలజిస్ట్ ఫారుక్ ఖాన్, వినోద్ ఆధ్వర్యంలో 250 మంది వైద్య సేవలు సద్విని యోగం చేసుకున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ పుట్టిగంపు వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఆరు నెలల్లో రోడ్ల పనులు పూర్తి

**మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు**

యడ్లపాడు(చైతన్యరథం): మండలంలో రోడ్ల నిర్మాణ పనులు ఆరు నెలల్లో పూర్తి చేస్తామని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తెలిపారు. నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు ఇప్పటికే 90 శాతానికి పైగా పూర్తి చేసిందని తెలిపారు. ఆదివారం యడ్లపాడు మండలం బోయపాలెం-చెంగిజ్‌ఖాన్ పేట రోడ్డు నిర్మా ణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు. 3.8 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలం లోపే నాణ్యతప్రమాణాలు తగ్గకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు కామినేని సాయిబాబు, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కక్కెర నాగేశ్వ రరావు, షేక్ రాజా మహమ్మద్, బద్దుల నరసయ్య, షేక్ బుడే, గ్రామ నాయకులు పాల్గొన్నారు.





## గణపవరంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

యడ్లపాడు, (చైతన్యరథం): గణపవరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి స్థానికంగా నిర్మించిన నూతన ఆర్చీని ప్రారంభించారు. బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తోట రాజా రమేష్, పేర్ని వీరనారాయణ, యశస్వి రమణ, బండారు పల్లి సత్యనారాయణ, నెల్లూరి సదాశివ రావు, షేక్ టీడీపీ కరీముల్లా, గంగా శ్రీని వాసరావు, జవ్వాజి మధన్‌మోహన్, కెళ్ళంపల్లి ఆచయ్య, కంచర్ల శ్రీనివాసరావు, కేళ్ళం పల్లి నరసింహారావు, వీర గంధం రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధి.. ఆదుకుంటాం

**డాక్టర్ గొట్టిపాటి వినతిపై సీఎం చంద్రబాబు స్పందన**

దర్శి, (చైతన్యరథం): తాళ్లూరు మండలం, మాధవరం గ్రామానికి చెందిన ఆదిత్య కుమార్, రవి ప్రకాష్ నిరుపేదలైన ఇద్దరు అన్నదమ్ములు వెన్నుముక కణాల క్షీణత అనే వ్యాధితో బాధపడుతున్నారని మార్కాపురం పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వివరించారు. దాదాపు కోట్లల్లో ఖర్చు అవుతుందని ఈ అరుదైన వ్యాధికి నివారణ కూడా అంతంత మాత్రమేనని ప్రత్యామ్నాయాలు కూడా చూస్తున్నామని వందలో ఒకరు ఇద్దరు మాత్రమే ఇలాంటి వ్యాధి వస్తుందని దీనిపై ప్రభుత్వపరంగా వారికి అందాల్సిన సహాయాన్ని అందజేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆ అభాగ్యులకు హామీ ఇచ్చారు. ఆ పేద రోగులకు అండగా ఉంటానని ముఖ్యమంత్రి హామీపై డాక్టర్ లక్ష్మీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఇద్దరు బాలురకు ప్రభుత్వపరంగా ఒక డాక్టర్‌గా తాను అండగా ఉంటానని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాదెండ్ల. (చైతన్యరథం): చిలకలూరిపేట మండలాలకు చెందిన 34 మందికి ఆదివారం తన నివాసంలో రూ.37,14,870 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తోట రాజా రమేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మధన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ ఉన్నారు.

# ఆ ఒక్క ఊళ్లోనే ఆధార్‌లేని 108 మంది అభాగ్యులు

**అవాక్కయిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**
**ఇలాంటి గ్రామాలు సర్వేపల్లి నియోజకవర్గంలో**
**ఇంకా ఎన్నెన్నో ఆఘమేఘాలపై ఆధార కేంద్రాల ఏర్పాటు**

సర్వేపల్లి, (చైతన్యరథం): గిరిజనుల బాగోగులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు, అరాచకాలు, దోపిడీలు, దురంతాలు తప్ప పేదల సంక్షేమం పట్టలేదన్నారు. గిరిజనుల కోసం నియోజకవర్గ స్థాయిలో వెంకటాచలంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడంతో పాటు ఇప్పటికే నాలుగు మండలాల్లోనూ ప్రత్యేక గ్రీవెన్స్ ల



నిర్వహిస్తామన్నారు. ఎక్కడ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించినా, ఏ గ్రామ పర్యటనకు వెళ్లినా ఆధార్ సంబంధిత సమస్యలే ఎక్కువగా రావడంతో పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించామని చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో గిరిజనులు, నిరుపేదలకు సంబంధించి ఉద్యోగులతో ప్రత్యేక సర్వే నిర్వహిస్తామన్నారు. ఐదేళ్లలో ఏ రోజూ ఈ సమస్యను పట్టించుకోలేదన్నారు, సచివాలయం ఉద్యోగులకు ప్రత్యేక లక్ష్యాలు నిర్దేశించారన్నారు. వందలాది మందికి ఆధార్ కార్డులు లేకపోవడంతో పాటు ఎక్కువ శాతం మంది వేలిముద్రలు, తదితర వివరాలను నిర్ణీత సమయంలో అప్ డేట్ చేసుకోకపోవడంతో ఆధార్ నంబర్లు సస్పెన్షన్‌లోకి వెళ్లాయన్నారు.విస్తుపోయే విషయాలు వెలుగులోకి రావడంతో ఆధార్ ప్రత్యేక కేంద్రాల నిర్వహణకు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తోటపల్లి గూడూరు మండలాన్ని ఎంపిక చేశామన్నారు. గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తోటపల్లి గూడూరు మండలం మల్లికార్జునపురంలో నిర్వహించిన ప్రత్యేక ఆధార్ శిబిరానికి గిరిజనులు పోటెత్తారు. మాచర్లవారిపాళెం సచివాలయం పరిధిలో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆధార్ శిబిరంలో 132 మంది వివరాలు నమోదు చేసుకోగా వారిలో మల్లికార్జునపురానికి చెందిన వారే 108 మంది ఉండడం గమనార్హం. తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి పంచాయతీ, ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయతీ చిన్న సంఘంలోనూ పెద్దసంఖ్యలో ఆధార్ కార్డులు లేని గిరిజనులు వెలుగులోకి వచ్చారు. వారందరికీ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టారు. వందలాది మంది గిరిజనులకు ఆధార్ కార్డులు లేని విషయం వెలుగుజూస్తుండటంతో మరిన్ని ప్రత్యేక శిబిరాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని సోమిరెడ్డి వెల్లడించారు.

**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 105 శంకుస్థాపనల్లో భాగంగా 17, 18, 21వ డివిజన్‌లలో స్థానిక ప్రజలతో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంట షేక్ షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు**



# పేద ప్రజల గుండెల్లో రంగాది చెరగని ముద్ర

**కాపుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

టంగుటూరు, (చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాల గుండెల్లో వంగవీటి మోహన రంగా ఎప్పుడూ ఉంటారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జయవరం గ్రామంలో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి డోలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గ్రామంలో కాపులు తక్కువ జనాభా ఉన్నప్పటికి వంగవీటి రంగాగారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న దృఢ సంకల్పం చాలా గట్టిదన్నారు. రంగా మరణాంతరం కీర్తిప్రతిష్టలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాయన్నారు. ఆయన పేదల పట్ల అత్యంత అభిమానం కలిగి ఉండేవారన్నారు. పేదలు, కార్మికులందరిని చేరదీసి, వారికి అండగా ఉండేవారన్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఇప్పటికి కూడా ప్రజలు గుర్తించుకుంటారు. టీడీపీ హయాంలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపు యువతకు స్వయం ఉపాధికి రుణాలిచ్చాం. కానీ గత 5 ఏళ్లు జగన్ కాపు కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఆ లోటును పూడ్చుకుంటూ సంక్షేమాన్ని అందిస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు ఏ పార్టీకి ఏ జిల్లాలో ఎవరికి నామినేటెడ్ పదవి ఇవ్వాలనేది ఆ పార్టీల నాయకులు నిర్ణయిస్తారని, కార్యకర్తలు సహనం పాటించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు



గొలగమూడి, (చైతన్తరథం): ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు పిలుపునిచ్చారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమవుతుందని స్పష్టం చేశారు. వెంకటాచలం మండలం అనికేపల్లి పంచాయతీ గొలగమూడిలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు మాట్లాడారు.

# గిద్దలూరు అభివృద్దే లక్ష్యం

**ఎమ్మెల్యే ముత్తుముల స్పష్టీకరణ**

గిద్దలూరు, (చైతన్యరథం): గిద్దలూరు పట్టణ అభివృద్దే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ముండ్లపాడు రోడ్డులో రూ. 10 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎస్టీపీ ప్రాజెక్ట్ (మురుగునీరు శుద్ధి కేంద్రం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. భూమి పూజా శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామన్నారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, గిద్దలూరు నగర పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్



పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మున్సిపల్ శాఖ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణలో పారా మెడికల్ ప్రతినిధుల సేవలు మరువలేనివి

**ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షేక్. అబ్దుల్ అజీజ్ కితాబు**

నెల్లూరు నగరంలోని అభిరామ్ హోటల్ కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 8 వ వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఖాజామియ్యా సభా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కొన్నేళ్ల కిందట గ్రామాల్లో ఎటువంటి మెరుగైన కార్యాలు లేని సమయంలో పారా మెడికల్ సిబ్బంది గామాల్లో వైద్య సేవలు అందించారని తెలిపారు. 2017లో గ్రామీణ వైద్య సేవకులుగా ప్రణాళికబద్ధంగా గుర్తింపు ఇవ్వాలన్న ఆలోచనతో టిడిపి ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే గుర్తింపు ఇస్తానని చెప్పి మాట తప్పి టిడిపి ప్రభుత్వం ఇచ్చిన జీవోను విస్మరించిందని అన్నారు. గ్రామీణ వైద్య సేవకులుగా గుర్తింపు ఇవ్వాలని వీరు కోరుతున్నారని తెలిపారు. వీరు చేస్తున్న సేవలకు గుర్తింపు ఇవ్వాలన్నా చట్టబద్ధత తేవాలన్నా ఒక ప్రణాళిక అవసరమని అన్నారు. ఏ ప్రతిపాదికన వీళ్ళకి గుర్తింపు ఇవ్వాలో వీరినే ప్రణాళిక రూపొందించమని అడిగామని అన్నారు. తద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి వీరికి గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో డా. సిరాజ్, భాను కిరణ్, చాన్ బాషా, ఖాజా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యం కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం

## ఎన్టీఆర్ వైద్య సేవ పథకం వర్తించని వారికి కూడా సాయం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## 16మందికి 14 లక్షల 96వేలు సాయం గతంలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారన్న ఎమ్మెల్యే సునీత

రాప్తాడు, (చైతన్యరథం): పేదల ఆరోగ్యం కోసం ఈ ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు సంబంధించిన 16మందికి 14లక్షలు 96వేలు రూపాయలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. వీరికి రామగిరి మండలం వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత చెక్కులు అందజేశారు. కష్ట సమయంలో వైద్యం కోసం శక్తికి మించి ఖర్చు చేసుకున్నామని.. తమ ఇబ్బందులు గుర్తించి సీఎం సహాయ నిధి కింద ఆర్థికంగా ఆదుకున్నారని లబ్ధిదారులు అన్నారు. ఎమ్మెల్యే సునీతకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తామని చెప్పేవారని.. అయితే సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వలన సకాలంలో చాలా మందికి వైద్యం అందలేదన్నారు. ఈ ప్రభుత్వం రాగానే ఎన్టీఆర్ వైద్య సేవను విస్తృతం చేశామన్నారు. కొందరికి ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అందని పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు పొందిన వారికి కూడా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా అడిగిన వెంటనే వైద్యానికి సాయం చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పార్టీలకతీతంగా అందిస్తున్నామని.. గతంలో లాగా పేదల ఆరోగ్యం విషయంలో కూడా పార్టీలు చూడటం లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.



# రైతు సమస్యలకు రైల్వే పరిష్కారం

కొత్త చెరువు, (చైతన్యరథం): కొత్త చెరువు రైతుల సౌకర్యార్థం రూ.3 కోట్లతో రైల్వే పాస్ నిర్మాణ పనులకు సెంట్రల్ రైల్వే అధికారులు ఆమోదం తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రైతుల పొలాలకు వెళ్లేందుకు కొత్త చెరువు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర సహాయమంత్రి సోమన్న ఆదేశాల మేరకు బెంగళూరు సదరన్ రైల్వే అధికారులు శనివారం కొత్తచెరువుకు వచ్చారు. రైల్వే అండర్ పాస్ కింద భారీగా నిలుస్తున్న వర్షపు నీరు బయటకు పంపించేందుకు ప్రత్యేక పైప్ లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. రైతుల పొలాలకు వెళ్లేందుకు రైల్వే లైన్ కింద 20 అడుగుల వెడల్పుతో 11 అడుగుల ఎత్తుతో అదనంగా నూతన అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర రైల్వే అధికారులు రూ.3 కోట్లతో పనులు చేపట్టి అత్యంత వేగంగా పనులు పూర్తి అయ్యేలా రైల్వే అధికారులు తీసుకున్నారు. కేంద్ర రైల్వే అధికారులు ఆమోదించిన ఈ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ



## పల్లె కృషిపై స్థానికుల ప్రశంసలు

మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్ర సహాయ మంత్రి సోమన్న ప్రత్యేక కృషితో కొత్తచెరువు రైతుల ప్రయోజనాల కోసం కొత్త చెరువు పెనుకొండ రహదారిలో ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద భారీగా నిలుస్తున్న వర్షం నీరును తొలగించి ప్రత్యేక పైపులైన్ తో బయటికి పంపే పనులు మంజూరైనందుకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కేంద్రమంత్రి సోమన్నకు రైల్వే ఇంజనీరింగ్ అధికారులకు రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పొలాలకు వెళ్లేందుకు అదనంగా నూతన అండర్ బ్రిడ్జి మంజూరైందని ఈ పనులు అత్యంత త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ పాత అండర్ పాస్ కింద నిలబడే వర్షపు నీరు ప్రత్యేక పైప్లైన్లు మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కొత్తచెరువు రైతుల కళా సహకారమైనందుకు కేంద్ర రైల్వే మంత్రికి, కేంద్ర రైల్వే అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొత్తచెరువు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే నూతన అండర్ పాస్ నిర్మాణ పాత రైల్వే వంతెన కింద నిలుస్తున్న వర్షం నీరును బయటకు పంపేందుకు ప్రత్యేక పై ప్లాన్ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కృషి పట్ల కొత్తచెరువు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ పరిషత్ గుప్తా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రామ్మోహరావు, పుట్టపర్తి రైల్వే సెక్షన్ ఇంజనీర్ గంగాధర్, సెక్షన్ ఇంజనీర్ సతీష్ లోకేష్ , కొత్తచెరువు టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మండల టీడీడీ కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే సామాజిక న్యాయం

## గ్రీష్మ, బీద, బీటీ ఎంపిక అభినందనీయం

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



విజయవాడ (చైతన్యరథం): ఎస్సీ, బీసీలకు పదవులు కేటాయించడం, ప్రాధా న్యం ఇవ్వడంలో చంద్రబాబు ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టీడీపీ అంటేనే బీసీల పక్షపాతి అని గుర్తుచేశారు. ఎమ్మెల్సీలుగా ఎంపికైన కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడుకు శుభాకాం క్షలు తెలిపారు. ప్రాంతాలు, సామాజిక వర్గాలకు సమ న్యాయం చేస్తూ టీడీపీ ఎమ్మె ల్యే కోటా

ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు బీసీల తరపున కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు.

## టీడీపీ నేతకు చేజెర్ల పరామర్శ

కోవూరు, (చైతన్తరథం): మాజీ ఎంపిటిసి సభ్యులు ఎస్పీఎన్ శీను అనారోగ్యం కారణంగా హాస్పటల్లో చికిత్స తీసుకన్నారు. కోవూరు మండలం పడుగుపాడు లోని లక్ష్మీనారాయణ పురంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ఆదివారం ఆయనను పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరు విజయ్, గొర్రెపాటి నరసింహ, ఇందుపూరు మురళి కృష్ణ రెడ్డి,గుంజి శ్రీహరి, వావిళ్ళ భాస్కర్, కాటంగారి అదెయ్య, దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో కృష్ణకిషోర్‌రెడ్డి

గిద్దలూరు(చైతన్యరథం): పట్టణంలోని 7వ వార్డులోని బిలాల్ మజీద్‌లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా మసీదులో నిర్వహించిన ప్రార్థనలో పాల్గొన్న ఆయన తర్వాత ఇఫ్తార్ విందును వడ్డించారు. ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందని చెబుతూ పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిల్లా రమేష్, తురిమెళ్ళ సురేష్, బద్రీనాథ్ వేములపాటి చెన్నయ్య, సంపత్ రెడ్డి, ప్రసాదవ్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికవృద్ధే చంద్రన్న లక్ష్యం

## తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల



తిరుపతి, (చైతన్యరథం): మహిళలను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి మానసిక స్థైర్యాన్ని నింపారని తిరుపతి పార్ల మెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని..తొలి తెలుగు మహిళా స్పీకర్‌ను ఎంపిక చేసిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. తిరుపతిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా ప్రభు త్వం చర్యలు చేపట్టిందన్నారు. మహిళలు, పిల్లల భద్రత కోసం శక్తి బృందాలను ప్రారం భించారు. చేనేత రథాలను ప్రారంభించి వీటి ద్వారా చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలని చంద్రబాబు ప్రతి జిల్లాకు రూ.60 లక్షలు కేటాయించారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమార్ అమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు గ్రాట్యుటీని సీఎం అమ లు చేసేందుకు ఆదేశాలి చ్చారని తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ అధ్యక్షురాలు రేవతి, రజక నగర మహిళా అధ్యక్షురాలు యశోద, 17వ డివిజన్ జనరల్ సెక్రెటరీ పి.హేమావతి, 12వ డివిజన్ అధ్యక్షురాలు నీలిమ, 35వ డివిజన్ బూత్ ఇంచార్జి సుజాతమ్మ, రెండో డివిజన్ అధ్యక్షుడు రామాయాదవ్, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి మహిళలే బలం

## అందుకే టీడీపీలో అంత ప్రాధాన్యత పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఈ స్థాయిలో భారీ విజయం సాధించిందంటే మహిళలు పెద్ద ఎత్తున ఆశీర్వదించడం వలనేనని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొని నియోజకవర్గ మహిళలందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఉండేలా చేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ వద్ద నుంచి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వరకు అంతా మహిళాభ్యున్నతి కోసం పాటుపడుతున్నారన్నారు. చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో మహిళలకు అవకాశం కల్పించారన్నారు. ఇంకా ఈ రిజర్వేషన్ పెంచేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈరోజు టైలరింగ్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి.. కుట్టుమిషన్లు పంపిణీ కూడా చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. మహిళా భద్రత విషయంలో కూడా ఈ ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా శక్తి ముందు ఏది నిలబడదని శ్రీరామ్ వ్యాఖ్యానించారు.



# ఎయిమ్స్‌లో చేరిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

### ఆసుపత్రికి ప్రధాని నరేంద్రమోదీ



ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్'లో పోస్టు చేశారు. జగదీప్ ధన్డ్ ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆదివారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో జగదీప్ ధన్‌ఖడ్‌ను ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయనకు ఎయిమ్స్ క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ)లో ఉంచి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం తెలుసు కున్న ప్రధాని మోదీ ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్యంపై ఆరా తీశారు. మరోవైపు ఈ ఉదయా న్నే కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఆస్పత్రికి వెళ్లి ఉపరాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి

### ఖండించిన భారత్



అమెరికాలోని కాలిఫోర్నియాలో హిందూ ఆలయంపై దాడి జరిగింది. చినో హిల్స్‌లోని బాప్స్ స్వామినారాయణ్ మందిరంపై పెయింట్‌తో కొందరు వ్యక్తులు విద్వేషపూరిత రాతలు రాశారు. ఆలయ అధికారులు ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే, ఈ దుశ్చర్యను భారత ప్రభుత్వం ఖండించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 'కాలిఫో ర్నియా చినో హిల్స్‌లోని హిందూ దేవాలయంపై జరిగిన దాడి వార్తలను చూశాం. ఇలాంటి హేయమైన చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా ప్రార్ధనా స్థలాలకు తగిన భద్రతను కల్పించాలని కోరుతున్నాం' అని జైశ్వాల్ పేర్కొన్నారు. గతేడాది సెప్టంబర్లోనూ ఇలాంటి ఘటనలే చోటుచేసుకున్నాయి. కాలిఫోర్నియా శాఖమెంటోలోని బాప్స్ శ్రీ స్వామినారాయణ మందిరంపై విద్వేష పూరిత రాతలు రాశారు. దీనికి ముందు సైతం న్యూయార్క్‌లోని బాప్స్ మందిరం వద్ద దుండగులు ఇదే విధంగా ప్రవర్తించారు.

# రైలులో మహిళ ప్రసవం



ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. హజ్రాత్ నిజాముద్దీన్–తిరుపతి మధ్య రాకపోకలు సాగించే ఈ రైలులో ప్రయాణిస్తున్న ఓ గర్భిణికి అకస్మాత్తుగా పురిటినొప్పులు మొదలయ్యాయి. దీంతో అప్రమత్తమైన రైల్వే సిబ్బంది.. స్థానిక ప్రయాణికుల సహాయంతో కదులుతున్న రైలులోనే ఆమెకు సురక్షితంగా డెలివరీ చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే వైద్య బృందం మథుర రైల్వే స్టేషన్ లో వచ్చి తల్లీ బిడ్డకు వైద్య పరీక్షలు నిర్వహించింది. ఇద్దరూ ఆరోగ్యంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని రైల్వే మంత్రిత్వశాఖ 'ఎక్స్'లో షేర్ చేయగా.. పలువురు నెటిజన్లు అభినందనలు, ప్రశంసలతో కామెంట్లు పెడుతున్నారు. అయితే, ఆ మహిళ ఎక్కడివారనే వివరాలను మాత్రం రైల్వే అధికారులు వెల్లడించలేదు.

### ట్రంప్ ఒత్తిడితో కాదు..

# వాణిజ్య సంబంధాలకే సుంకాల తగ్గింపు

### తోసిపుచ్చిన భారత అధికార వర్గాలు



భారత్ అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తుందన్న అంశాన్ని తాను బహిరం గంగా లేవనెత్తడం వల్లే..ఆ దేశం ఆందోళన చెంది సుంకాలను తగ్గించడానికి అంగీక రించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. ఈ విష యంపై భారత అధికారిక వర్గాలు మాత్రం ఆ వ్యాఖ్యలను తోసిపుచ్చుతునట్లు సమాచా రం. సుంకాల తగ్గింపునకు చర్యలు నిజమే అయినప్పటికీ ఆయన ఆరోపణలతో తాము ఈ నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సం బంధా లను పెంపొందించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్యలు తీసు కుంటున్నట్లు వెల్లడించాయి."గతంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో భారత్ వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే వంటి దేశాలపై సుంకాలను తగ్గించింది. ప్రస్తుతం ఐరోపా సమాఖ్య, యూకేతోనూ పలు ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అగ్రరాజ్యంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి వీటిని తగ్గించాలని న్యూదిల్లీ నిర్ణయం తీసుకుంది. అంతే కానీ, అమెరికా భారత్పై విధించనున్న సుంకాల అమలుకు సమయం దగ్గరపడుతు న్నందుకు కాదు" అని భారత అధికారులు చెబుతున్నట్లు మీడియాలో కథనాలు వెలువ డ్డాయి. నివేదికల ప్రకారం.. వ్యవసాయ ఉత్పత్తులు మినహా దాదాపు అన్ని వస్తువులపై సుంకాలను తొలగించాలని అమెరికా భారతన్ను కోరింది. న్యూదిల్లీకి వాషింగ్టన్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కాగా 2030 నాటికి దీనిని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తుంది. గత నెల ప్రధాని మోదీ అమె రికా పర్యటనకు వెళ్లిన సమయంలో 2025 చివరి నాటికి.. ఇరుదేశాల మధ్య పరస్పరం ప్రయోజనకరమైన బహుళ రంగాల ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తొలిదశపై చర్చలు జరపడానికి ట్రంప్ అంగీకరించారు. ఇందులో భాగంగానే మరిన్ని వస్తువులకు మార్కె ట్‌ను తెరవడం, సుంకాల అడ్డంకులను తొలగించడానికి ఇరుదేశాల నేతలు ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకా లు విధిస్తామని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. న్యూదిల్లీని టారిఫ్ కింగ్ గా అభివర్ణిస్తూ.. తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆయన ఆరోపించా రు. ఏప్రిల్ 2న భారత్, చైనాలపై విధించే సుంకాలు.. అమెరికా దశను మార్చనున్నా యని అన్నారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బీటీఏ కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని పేర్కొంది.

### భారత్ -న్యూజిలాండ్ ఛాంపియన్స్ ఫైనల్..

# రూ.5 వేల కోట్ల బెట్టింగ్‌లు!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్–న్యూజిలాండ్ జట్లు దుబాయ్ వేదికగా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు భారీ ఎత్తున బెట్టింగ్‌లు జరిగినట్లు నిఘావర్గాలు పసిగట్టాయి. వీటి విలువ దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా ఉంటుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఇటీవల ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు భారత్–ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్ సమయంలో బెట్టింగ్‌కు పాల్పడి న కొందరిని అరెస్టు చేశారు. ల్యాప్టాప్స్, మొబైల్స్‌లో లైవ్లో బెట్టింగ్ నిర్వహిస్తుండగా వారు అధికారులకు దొరికిపోయారు. తాజాగా వీరి విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓ వెబ్‌సైట్లో మాస్టర్ ఐడీని ఉపయోగించి వీటిని నిర్వహిస్తు న్నారు. ఒక్కో లావాదేవీపై 3 శాతం కమిషన్ తీసుకుంటున్నట్లు పోలీసులు గుర్తిం చారు. కొందరు రూ.35 వేలు అద్దె చెల్లించి ఇళ్లు తీసుకొని వాటిని బెట్టింగ్ కేంద్రా లుగా మార్చేస్తున్నట్లు వెల్లడించారు. ఫోన్ల సాయంతో ఆఫ్‌లైన్‌లో కూడా పందేలు జరుగుతున్నట్లు అధికారులు చెప్పారు. ఈ ముఠాలకు అండర్ వరల్డ్ డాన్, ముంబయి పేలుళ్ల సూత్రధారి దావుద్ ఇబ్రహీంకు చెందిన కంపెనీతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ గ్యాంగ్ దుబాయ్ వేదికగా ఫైనల్ మ్యాచ్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం. దిల్లీలో అరెస్టు చేసిన వారి నుంచి మొత్తం రూ.22 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు.. కెనడాలో ఓ బెట్టింగ్ యాప్‌ను అభివృద్ధి చేసిన ఛోటా బన్సల్ అనే వ్యక్తి దుబాయ్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దిల్లీకి చెందిన మరో వ్యక్తి క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న విషయాలను ఎప్పటికప్పుడు బుకీల తో పంచుకుంటాడు. మనీశ్ సాహానీ అనే వ్యక్తి ఈ ముఠాకు నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# కర్ణాటకలో కుప్ప కూలిన బిల్డింగ్

### ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం



కర్ణాటకలో పాడుబడిన భవనం కూలిపోయింది. ఈ సంఘటనలో ఒకరు మరణించగా కొందరు గాయపడ్డారు. ఇద్దరు వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం బేలూరు బస్టాండ్ వద్ద ఉన్న పాడుబడిన బిల్డింగ్ కూలిపోయింది. ఆ సమయంలో భవనం ముందు కొందరు కూర్చొన్నారు. ఈ సంఘటనలో ఒకరు మరణించగా నలుగురు గాయపడ్డారు. మృతుడ్ని అమర్‌నాథ్‌గా గుర్తించారు. బిల్డింగ్ కూలడం చూసి స్థానికులు భయాందోళన చెందారు.

కాగా, పురాతన బిల్డింగ్ కూలిన సమాచారం తెలుసుకున్న పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన నలుగురిని హసన్‌లోని హిమ్స్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పోలీస్ అధికారి తెలిపారు. బిల్డింగ్ కూలిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

### వాహనంతో ఢీకొట్టి..

# జర్నలిస్ట్‌పై కాల్పులు.. హత్య



బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్‌ను దుండగులు వాహనంతో ఢీకొట్టారు. ఆ తర్వాత అతడిపై కాల్పులు జరిపి హత్య చేశారు. కలకలం రేపిన ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. రాఘవేంద్ర బాజ్‌పాయ్ ఒక హిందీ దినపత్రికకు స్థానిక విలేకరిగా పని చేస్తున్నాడు. ఆర్టీఏ కార్యకర్త కూడా అయిన ఆయనకు శనివారం మధ్యాహ్నం 3.15 గంటల సమయంలో ఫోన్ వచ్చింది. దీంతో ఇంటి నుంచి బైక్‌పై బయలుదేరాడు.

కాగా, లక్నో–ఢిల్లీ జాతీయ రహదారిపై బైక్‌పై వెళ్తున్న జర్నలిస్ట్ రాఘవేంద్రను ఒక వాహనం ఢీకొట్టింది. ఆ తర్వాత అతడిపై మూడు రౌండ్లు కాల్పులు జరిగాయి. రక్తం మడుగుల్లో పడి ఉన్న రాఘవేంద్ర రోడ్డు ప్రమాదానికి గురై మరణించినట్లుగా తొలుత పోలీసులు భావించారు.

మరోవైపు మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతడి శరీరంపై మూడు బుల్లెట్ గాయాలున్నట్లు డాక్టర్లు గుర్తించారు. దీంతో జర్నలిస్ట్ రాఘవేంద్రను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. జర్నలిస్ట్ హత్యా సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

### నేడే కెనడా కొత్త ప్రధాని ఎంపిక

# ట్రూడో వారసుడు ఎవరో?



కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడ్ తన పదవి నుంచి వైదొలగ నున్నట్లు ఈ జనవరిలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నూతన సారథిని ఎన్నుకునేందుకు అధికార లిబరల్ పార్టీ సిద్ధమైంది. ఇందుకోసం నేడు (మార్చి 9) పార్టీలో ఓటింగ్ నిర్వహించనుంది. ఈ రేసులో నలుగురు కొనసాగుతున్నారు. అమెరికా నుంచి కెనడా సుంకాల సవాలు ఎదుర్కొంటున్న వేళ.. కెనడా పాలనా పగ్గాలు ఎవరు చేపట్టనున్నారనే విషయం ఆసక్తిగా మారింది.

**రేసులో నలుగురు..**

లిబరల్ పార్టీ సారథి రేసులో మార్క్ కార్నీ, క్రిస్టియా ఫ్రీలాండ్, కరినా గౌల్డ్, ఫ్రాంక్ బేలిస్లు ఉన్నారు. వీరిలో కార్నీ, ఫ్రీలాండ్ల మధ్య తీవ్ర పోటీ ఉన్నప్పటికీ.. మాజీ బ్యాంకర్ మార్క్ కార్నీ నూతన ప్రధానిగా ఎన్నికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ కెనడాకు మాజీ గవర్నర్గా పనిచేసిన మార్క్ కార్నీ.. అంతకుముందు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్ గానూ చేశారు. ఇక ట్రూడో ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన క్రిస్టియా ఫ్రీలాండ్.. గత డిసెంబర్లో తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె రాసిన సుదీర్ఘ లేఖ.. ట్రూడో రాజీనామాకు దారితీసిందనే వాదన కూడా ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి సుంకాల సవాళ్లు ఎదురవు తున్న వేళ కెనడా నూతన ప్రధాని ఎంపిక మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. వీటిని ఎదుర్కొనేందుకు తమ వద్ద ఉన్న ప్రణాళికలు ఉన్నాయని ప్రధాని రేసులో ఉన్న లిబరల్ పార్టీ నేతలు ధీమాగా చెబుతున్నారు. సీక్రెట్ ఓటింగ్ ద్వారా పార్టీ అధినేతను ఎన్నుకోనుండగా.. ఇందులో సుమారు 1.40 లక్షల మంది ఓటర్లు పాల్గొన నున్నారు. విజేతగా నిలిచిన వారిచే గవర్నర్ జనరల్ నూతన ప్రధానిగా ప్రమాణం చేయిస్తారు.

# న్యూయార్క్ నగరాన్ని కమ్మేసిన కార్చిచ్చు

న్యూయార్క్ నగరాన్ని కార్చిచ్చు పొగ కమ్మేస్తోంది. శనివారం లాంగ్ ఐలాండ్లోని హెూంప్టన్స్లో ఈ మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది దీనిని అదుపు చేసేం దుకు ప్రయత్నిస్తున్నారు. తీవ్రమైన గాలుల కారణంగా దట్టమైన పొగ ఆకాశమంతటా వ్యాపిస్తోంది. ఫలితంగా కొన్ని ప్రధాన రహదారులను అధికారులు మూసివేశారు. హెూంప్టన్స్లో నాలుగు చోట్ల ఈ మంటలు పుట్టుకొచ్చాయి. మధ్యాహ్నం ఒంటి గంటకల్లా మోరిచెస్, ఈస్ట్పుర్టు, వెస్ట్ హెూంప్టన్స్లో సహా పలు ప్రాంతాలకు ఇవి వ్యాపించాయి. దీంతో ఆ ప్రదేశాలు దట్టమైన పొగతో నిండిపోయాయి. మూడు చోట్ల మంటలు అదుపులోకి తీసుకురాగా హెూంప్టన్స్లో 50 శాతం అగ్నికీలలను ఆర్పే శారు. ఈ కార్చిచ్చు కారణంగా రెండు వాణిజ్య భవనాలు కాలిపోయాయి. అయితే, స్థానికంగా ఉన్న గృహాలకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు చెబుతున్నారు. పెద్దఎత్తున గాలులు వీయడంతో దట్టమైన పొగ నగరమంతా వ్యాపిం చింది. ఇక న్యూయార్క్ గవర్నర్ హెూచుల్ అక్కడ అత్యవసరస్థితిని ప్రకటించారు. స్థానికులను ఆ ప్రాంతం నుంచి తరలిస్తున్నట్లు తెలిపారు. మంటలను అదుపు చేసేందుకు హెలికాప్టర్లతో నీటిని చల్లుతున్నట్లు వెల్లడించారు. పొగ కారణంగా గాలి నాణ్యత క్షీణిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.



# నాటో నుంచి అమెరికా నిష్క్రమించాలి

### ఎలాన్‌మస్క్ కీలక వ్యాఖ్యలు

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ కూటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుంచి నిష్క్రమించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీనియర్ సలహాదారు మైక్ లీ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్కు మస్క్ మద్దతుపలికారు. వెంటనే అగ్రరాజ్యం నాటో, ఐక్యరాజ్య సమితి నుంచి నిష్క్రమించాలని కోరారు. ఐరోపా దేశాల రక్షణ కోసం యూఎస్ డబ్బులు చెల్లించడం ఏమాత్రం సమంజసమైన విషయం కాదని పేర్కొన్నారు. ఇప్పటికే నాటో భవిష్యత్తుపై ఆ దేశాల్లో సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో మస్క్ వ్యాఖ్యలు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. గతంలో నాటో దేశాల్లో నిధుల కేటాయింపుపై ట్రంప్ మాట్లాడు తూ కూటమిలో నిర్ణయించిన విధంగా అన్ని దేశాలు రక్షణ వ్యవస్థ బలోపేతానికి తమ జీడీపీ నుంచి తగిన మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు. నాటోలోని ఇతర దేశా లు తమ వంతు నిధులను కేటాయించకపోతే తమ రక్షణ దళాలను వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. కాగా రక్షణ వ్యయాన్ని భారీగా పెంచే ఉద్దేశంతో ఈయూ దేశాలు గత వారం బ్రస్సెల్స్‌లో అత్యవసర శిఖరాగ్ర సమావేశం నిర్వహిం చాయి. తమ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు 800 బిలియన్ యూరో ల (841 బిలియన్



డాలర్ల)తో ప్రణాళిక ప్రతిపాదించాయి. రక్షణ కోసం సభ్య దేశాల కు 162.5 బిలియన్ డాలర్ల రుణాలను అందించే యూరోపియన్ కమిషన్ ప్రతిపా దనపై చర్చించాయి. తాజాగా ఉక్రెయిన్ పట్ల అమెరికా తీరు ఐరోపా దేశాల్లో ఆందో ళనను రేకెత్తిస్తోంది. అసలు యూఎస్ వ్యూహం ఏమిటో ఇప్పటికీ స్పష్టంగా తెలియ ట్లేదని ఈయూ రక్షణ కమిషనర్ ఆండ్రియస్ కుబిలియస్ అన్నారు.

## వైట్ హౌస్ సమీపంలో అనుమానితుడు

### అమెరికా సీక్రెట్ సర్వీస్ బృందం కాల్పులు



అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ సమీపంలో కాల్పులు జరిగాయి. ఓ అను మానితుడిపై అమెరికా సీక్రెట్ సర్వీస్ బృందం కాల్పులు జరిపింది. అమెరికా కాలమాన ప్రకారం ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇండియానా నుంచి వాషింగ్టన్కు వస్తున్న ఓ వ్యక్తి కదలికలను స్థానిక పోలీసులు గుర్తించారు.. అతను వైట్ హౌస్ సమీపంలో ఉన్నట్లు సీక్రెట్ సర్వీస్ కు సమాచారం అందించారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అధ్యక్ష భవనానికి కొంత దూరంలో పార్క్ చేసిన ఒక వాహనాన్ని గుర్తించారు. సమీపంలో ఓ వ్యక్తి నడిచి వెళుతుండగా.. అతడి వద్దకు చేరుకునేందుకు ప్రయత్నిం చారు. అధికారులు రావడాన్ని గమనించిన అతడు వెంటనే తన వద్ద ఉన్న తుపాకీ బయటకు తీశాడు. దీంతో అనుమానితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తుం డగా వారి మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. అతడు కాల్పులు జరిపేందుకు యత్నిస్తుండ గా.. సిబ్బంది కూడా నిందితుడిపై కాల్పులు జరిపారు. ఆ సమయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్లోరిడాలో ఉన్నారు. ఈ ఘటనలో అనుమానితుడి గాయపడినట్లు అధికా రులు మీడియాకు వెల్లడించారు. అతడిని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనలో సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని.. వారంతా సురక్షితంగా ఉన్నట్లు తెలియజేశారు. అయితే.. ప్రస్తుతం అతడి పరిస్థితి ఎలా ఉందనే విషయం మాత్రం వెల్ల డించలేదు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

# నేను అలానే చేస్తే

### కీవ్ సేనలు కుప్పకూలుతాయి: మస్క్



రష్యాతో యుద్ధం శాశ్వతంగా కొనసాగేలా చేస్తున్నారంటూ ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మండిపడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా తమ 'స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తే.. యుద్ధక్షే త్రంలో కీవ్ సేనలు కుప్పకూలుతాయని హెచ్చరించారు. యుద్ధం విషయంలో పుతిన్నను పక్కనపెట్టి.. కేవలం ఉక్రెయిన్నే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారనే ట్వీట్‌పై మస్క్ ఈమేరకు స్పందించారు. "ఉక్రెయిన్ విషయంలో ముఖాముఖికి రావాలంటూ గతంలో పుతిన్కు సవాలు విసిరాను. మరోవైపు.. కీవ్ సైన్యానికి మా స్టార్ లింక్ వ్యవస్థ వెన్ను దన్నుగా నిలుస్తోంది. ఒకవేళ ఈ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తే.. రణరంగంలో కీవ్ సేనలు కుప్పకూలుతాయి. ఏదేమైనా ఉక్రెయిను ఓటమి అనివార్యం. అయినప్పటికీ ఏళ్ల తరబడి సాగుతున్న ఊచకోత విసుగు పుట్టిస్తోంది. వాస్తవికతతో ఆలోచించేవారు, అర్థం చేసుకునేవారు ఎవరైనా ఈ యుద్ధాన్ని ఆపాలని కోరుకుంటారు" అని మస్క్ పేర్కొ న్నారు. మరోవైపు.. వైట్ హౌస్ సమీపంలో భారీ ఉక్రెయిన్ జెండా ఆవిష్కరణకు నిధులు ఎవరు కేటాయించారు? అంటూ 'ఎక్స్' వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు మస్క్ స్పందించారు "టాప్ 10 ఉక్రెయిన్ సంపన్నులపై.. ముఖ్యంగా మొనాకోలో విలాస భవనాలు కలిగి ఉన్నవారిపై ఆంక్షలు విధించాలి. తద్వారా ఇటువంటి కార్య కలాపాలకు అడ్డుకట్ట పడుతుంది" అని తెలిపారు. ఇదిలా ఉండగా.. రష్యా దాడుల్లో ఉక్రెయిన్ కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో ప్రస్తుతం స్టార్‌లింక్ సేవలందిస్తోం ది. సైన్యానికి ఇది ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది.

# పైప్‌లైన్‌లో 15 కి.మీ నక్కుతూ వెళ్లి

### ఉక్రెయిన్ సేనలను ఉక్కిరిబిక్కిరి చేసి - కీవ్ సేనల.. కట్టడికి రష్యన్ సేనల వినూత్న మార్గం

గతేడాది ఉక్రెయిన్ సైనికులు రష్యా సరిహద్దులు దాటి అక్కడి కాస్క్ ప్రాంతాన్ని అనూహ్య రీతిలో స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఆ ప్రాంతంలో ఇరు పక్షాల నడుమ పోరాటం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే కీవ్ సైన్యాన్ని కట్టడి చేసేం దుకు రష్యన్ ప్రత్యేక బలగాలు వినూత్న మార్గాన్ని అనుసరించినట్లు తెలుస్తోంది. ఓ గ్యాస్ పైప్‌లైన్‌లో దాక్కుని కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి మరీ ప్రత్యర్థులపై విరుచుకుపడినట్లు వెల్లడైంది. ఉక్రెయిన్ సైన్యంతో పాటు రష్యన్ యుద్ధ బ్లాగర్లను ఉటం కిస్తూ అంతర్జాతీయ మీడియాలో ఈ మేరకు కథనాలు వెలువడ్డాయి. గతేడాది ఆగస్టులో ఉక్రెయిన్ సైన్యాలు రష్యాలోని కస్క్‌లో ప్రవేశించాయి. వ్యూహాత్మక సరిహద్దు పట్టణం సుడ్జా సహా దాదాపు 1000 చదరపు కిలోమీటర్ల మేర భూభాగాన్ని స్వాధీనం చేసు కున్నాయి. వందలాదిమంది స్థానికులను యుద్ధఖైదీలుగా బంధించాయి. దీంతో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత రష్యాలో కొంత భూభాగాన్ని ఆక్రమించిన మొట్టమొదటి దేశంగా ఉక్రెయిన్ నిలిచింది. అయితే నెలల వ్యవధిలోనే మాస్కో బలగాల ధాటికి వెనుకంజ వేసింది. దాదాపు 50 వేల మంది రష్యన్, ఉత్తర కొరియా సైనికులు విరుచు కుపడటంతో.. ఇప్పటికే అనేక మంది కీవ్ సైనికులు ప్రాణభయంతో పలాయనం చిత్తగించారు. ముఖ్యంగా సుజ్జ పట్టణంలో ఉక్రెయిన్ ఊహించని రీతిలో ఎదురుదాడులు చవిచూసినట్లు క్రెమ్లిన్ అనుకూల బ్లాగర్ యూరి పొడోలియాకా తన పోస్టుల్లో వెల్లడించారు. "కొంత కాలం క్రితం వరకు ఐరోపాకు గ్యాస్ సరఫరా చేసేందుకు ఉపయోగించిన భారీ పైప్లైనను మాస్కో దళాలు ఉపయోగించాయి. పైప్‌లైన్ లోపల దాదాపు 15 కిలోమీటర్ల మేర



నడుచుకుంటూ వెళ్లి.. సుజ్జ పట్టణం సమీపంలో ప్రత్యర్థు లపై దాడులు చేశాయి. కొంతమంది సైనికులు పైప్‌లైన్ చాలా రోజులు గడిపారు" అని తెలిపారు. ఉక్రెయిన్ పుతిన్ దండయాత్రకు ముందు సుజ్జ పట్టణ జనాభా దాదాపు 5,000. పైపైన్ వెంబడి అనేక స్టేషన్లు ఉన్నాయి. సుడ్జాను మళ్లీ చేజిక్కించుకునేందుకు రష్యన్ దళాలు గ్యాస్ పైప్లైన్ ద్వారా ఆ పట్టణంలోకి ప్రవేశించాయని టూ మేజర్స్ అనే మరో యుద్ధ బ్లాగర్ చెప్పారు. రష్యన్ సేనలు గ్యాస్ మాస్క్ ధరించి పైపుగుండా వెళ్తున్నట్లు కనిపిస్తున్న ఫొటోలు స్థానికంగా చక్కర్లు కొడుతున్నాయి. సుజ్జా శివార్లలో పట్టు సాధించేందుకు పుతిన్ బలగాలు పైపైనను ఉపయోగించాయని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ సైతం ధ్రువీకరించింది. అయితే వారిని సకాలంలో గుర్తించి దాడి చేసినట్లు వెల్లడించిం ది. స్థానికంగా మాస్కో సేనలకు భారీ నష్టాలు వాటిల్లుతున్నట్లు తెలిపింది.



▶ ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్!

# దుబాయ్‌లో దుమ్మురేపిన టీమిండియా

- హిట్‌మాన్ కెప్టెన్ ఇన్నింగ్స్
- రాణించిన శ్రేయస్, రాహుల్, అక్షర్
- ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లతో విజయం
- మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీ కైవసం

అద్వితీయమైన ప్రదర్శనతో టీమిండియా మరోసారి ఐసీసీ ట్రోఫీ విజేతగా నిలిచింది. అసాధారణ ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ– 2025ని సొంతం చేసుకుంది. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి ముచ్చటగా మూడో సారి ఈ మినీ ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో 2000 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయాలకు టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. ఈ విజయానంతరం భారత ఆటగాళ్లు సంతోషంతో ఎగిరి గంతేసారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్లకు 251పరుగులు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/45), కుల్‌దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు తీయగా... మహమ్మద్ షమీ(1/74), రవీంద్ర జడేజా(1/30) చెరో వికెట్ పడగొట్టారు.

అనంతరం భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసి గెలుపొందింది. రోహిత్ శర్మ(83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టుకు మెరుపు ఆరంభం అందించగా, శ్రేయస్ అయ్యర్(62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కేఎల్ రాహుల్(33 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 34 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ (2/46), మైకేల్ బ్రేస్‌వెల్(2/28) రెండేసి వికెట్లు తీయగా.. రచిన్ రవీంద్ర, కైల్ జెమీసన్ చెరో వికెట్ పడగొట్టాడు.

### రోహిత్ మార్క్ బ్యాటింగ్..

లక్ష్యచేధనకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. రెండో బంతినే తన ట్రేడ్ మార్క్ పుల్ షాట్‌తో సిక్సర్‌కు తరలించిన రోహిత్ శర్మ దూకుడుగా ఆడాడు. శుభ్‌మన్ గిల్(31) నిదానంగా ఆడినా.. రోహిత్ వేగంగా పరుగులు రాబట్టాడు. దాంతో పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 64 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 41 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని గ్లేన్ ఫిలిప్స్ స్టన్నింగ్ క్యాచ్‌తో మిచెల్ సాంట్నర్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్ కళ్లు చెదిరే క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 105 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### నిరాశపర్చిన కోహ్లీ..

ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(1)ని మైకేల్ బ్రెస్‌వెల్.. వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. దాంతో వరుసగా రెండు ఓవర్లు మెయిడిన్ అయి టీమిండియా బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. రచిన్ రవీంద్ర బౌలింగ్‌లో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో రోహిత్ శర్మ స్టంపౌటయ్యాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి శ్రేయస్ అయ్యర్ ఆచితూచి ఆడాడు.

### ఆదుకున్న అయ్యర్..

ముందుగా ఓ భారీ సిక్సర్‌తో ఒత్తిడి తగ్గించిన అయ్యర్.. వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీకి తరలించాడు. అతను ఇచ్చిన ఓ సునాయస క్యాచ్‌ను కైల్ జెమీసన్ నేలపాలు చేశాడు. అయితే ఆ కాసేపటికే శ్రేయస్ అయ్యర్‌ను మిచెల్ సాంట్నర్ పెవిలియన్ చేర్చాడు. దాంతో మళ్లీ మ్యాచ్ ఉత్కంఠగా మారింది. క్రీజులోకి వచ్చిన రాహుల్ సాయంతో అక్షర్ పటేల్ జట్టు స్కోర్‌ను 200 దాటించాడు. కానీ అక్షర్ ఓ అనవసర షాట్ ఆడి క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా ఓ భారీ సిక్సర్ బాదడంతో టీమిండియా విజయం లాంఛనమే అని అంతా అనుకున్నారు. కానీ అతను కూడా అనవసర షాట్‌తో పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన రవీంద్ర జడేజాతో కలిసి రాహుల్.. సింగిల్స్‌తో విజయం దిశగా జట్టును నడిపించాడు. జడేజా బౌండరీతో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

### వికెట్లతో దాండియా ఆడిన కోహ్లీ, రోహిత్!







బౌండరీతో విజయలాంఛనాన్ని పూర్తి చేసిన రవీంద్ర జడేజా.. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలతో కలిసి గంగ్నమ్ స్టైల్ డ్యాన్స్ చేయగా.. కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వికెట్లతో దాండియా ఆడారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లీని హగ్ చేసుకొని సంతోషం వ్యక్తం చేశాడు.

### బ్యాటింగ్ వైఫల్యంతోనే ఓటమి: మిచెల్ సాంట్నర్

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అన్నాడు. పవర్ ప్లేలో దక్కిన శుభారంభాన్ని కొనసాగించలేకపోయామని తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన మిచెల్ సాంట్నర్.. టీమిండియా స్పిన్నర్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. అసాధారణ ప్రదర్శనతో తమ ఓటమిని శాసించారని కొనియాడాడు. టీమిండియాలోని నలుగురు స్పిన్నర్లు వరల్డ్ క్లాస్ బౌలర్లని మెచ్చుకున్నాడు. బ్యాటింగ్‌లో తమ జట్టు 25 పరుగులు తక్కువ చేసిందని అభిప్రాయపడ్డాడు.


### వారి వల్లే ఈ ఓటమి..

'ఇదో అద్భుతమైన టోర్నీ. మేం ఎన్నో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొన్నాం. అద్భుతమైన క్రికెట్ ఆడాం. ఈ రోజు టాప్ క్లాస్ టీమ్ చేతిలో ఓడిపోయాం. ఈ మ్యాచ్‌లో ఓడినా.. మా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. విభిన్న పరిస్థితుల్లో ముందుకొచ్చి మెరుగైన ప్రదర్శన చేశారు. ఓ కెప్టెన్‌గా మా ఆటగాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించాలి. భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. పవర్ ప్లే తర్వాత మేం వరుసగా వికెట్లు కోల్పోయాం. ఈ గెలుపు క్రెడిట్ టీమిండియా స్పిన్నర్లదే. నలుగురు స్పిన్నర్లు వరల్డ్ క్లాస్ బౌలర్లు. మేం మా లక్ష్యానికి 25 పరుగులు తక్కువగా చేశాం. అయినా విజయం కోసం ఆఖరి వరకు పోరాడాం. ఫిలిప్స్ మరోసారి అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు.

### రోహిత్ బ్యాటింగ్ సూపర్..

పవర్ ప్లే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆ అవకాశాన్ని క్యాష్ చేసుకున్నారు. రోహిత్ బ్యాటింగ్ అసాధారణం. అతను మమ్మల్ని బ్యాక్‌ఫుట్‌లో పెట్టాడు. కానీ మ్యాచ్‌లో పరిస్థితులు ఒక్కసారి మారిపోతాయని మాకు తెలుసు. వికెట్లు తీస్తే పట్టు సాధించవచ్చని భావించాం. ప్రధాన టోర్నీల్లో రచిన్ రవీంద్ర అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది. గ్లేన్ ఫిలిప్స్‌తో కలిసి అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంత చిన్న వయసులోనే ఆటను అర్థం చేసుకోవడంతో పాటు ఆరంభంలో టీమిండియాపై ఒత్తిడి తెచ్చాడు. ఈ టోర్నీలో మా జట్టు ఆట తీరు సంతోషాన్నిచ్చింది. మా ప్లేయర్లు అంతా నా పనిని సులువు చేశారు. మేం విభిన్నమైన పిచ్‌లకు అడ్జస్ట్ అయ్యాం. తృటిలో టైటిల్ కోల్పోయినా.. ఇది మాకు గొప్ప టోర్నీ'అని మిచెల్ సాంట్నర్ చెప్పుకొచ్చాడు.

# గ్లామర్ లుక్స్‌తో కేక పుట్టిస్తున్న తమన్నా



రీసెంట్‌గా విజయ్ వర్మతో బ్రేకప్ చెప్పిన తమన్నా ప్రేమ కి దూరమవడం చాలా కష్టంగా ఉంటుంది అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. గత రెండేళ్లుగా నటుడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తున్న తమన్నా ఏమైందో ఏమో కొద్దిరోజులుగా విజయ్ వర్మతో కలిసి కనిపించడం లేదు. దానితో తమన్నా - విజయ్ వర్మ మధ్యలో బ్రేకప్ అయ్యింది అనే ప్రచారం ఊపందుకుంది. తమన్నా కానీ, విజయ్ వర్మ కానీ ఈ విషయం డైరెక్ట్ గా చెప్పలేదు, ఇండైరెక్ట్ గా తమన్నా మాత్రం బ్రేకప్ పై పోస్ట్ లు పెడుతుంది. ఇక సౌత్‌లో కేవలం ఓదెల 2లో నటిస్తున్న తమన్నా ఎక్కువగా ముంబై లోనే కనిపిస్తుంది. నార్త్ కి వెళ్ళాక తమన్నా గ్లామర్ హీట్ పెంచేసింది.

టూ మచ్ గ్లామర్‌తో తమన్నా అద్దరగొట్టేస్తుంది. తాజాగా బాలీవుడ్‌లో ఓ ఈవెంట్ కి వెళ్లిన తమన్నా తన లేటెస్ట్ లుక్స్‌ని పోస్ట్ చేసింది. అలా తమన్నాను చూడగానే అమ్మో తమ్ము బేబీ మామూలుది కాదు, ముంబై వెళ్ళాక అందాల ఆరబోత ఎక్కువైంది అంటూ కామెంట్ చేస్తున్నారు.

# మాస్ మహారాజ్‌తో ఆ ఇద్దరు భామలు







ప్రస్తుతం రవితేజ తన తాజా చిత్రం మాస్ జాతర షూటింగ్ లో మునిగిపోయాడు. అయితే దీని తర్వాత ఏ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే విషయంలో ఆసక్తికర చర్చలు సాగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం క్లాస్ చిత్రాల దర్శకుడు కిషోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ ఓ సినిమాకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కథను వినిపించగా ప్రస్తుతం ఫైనల్ స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు అనార్కలి అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

ఈ కథలో ఇద్దరు కథానాయికలకు ప్రత్యేక స్థానం ఉందని తెలుస్తోంది. అందుకే ఈ పాత్రలను ఎవరు పోషిస్తారనే అంశంపై భారీ ఆసక్తి నెలకొంది. హీరోయిన్ రేసులో మమితా బైజు, కయాదు లోహార్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

మమితా బైజు ఇప్పటికే ప్రేమలు సినిమా ద్వారా ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ఇక కయాదు లోహార్ విషయానికి వస్తే ఆమె తాజాగా విడుదలైన రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ చిత్రంతో మంచి హిట్ అందుకుంది. ఇద్దరూ యత్కి బాగా కనెక్ట్ అయ్యారు. అందుకే కిషోర్ తిరుమల స్టైల్లో రాసుకున్న ఈ కథలో వీరు మరింత మెప్పిస్తారని అంచనా వేస్తున్నారు. ఆయన దర్శకత్వంలో హీరోయిన్లకు ప్రాధాన్యత ఉండటం సహజమే. అందం అభినయాన్ని సమపాళ్లలో చూపించాల్సిన ఈ పాత్రల్లో మమితా, కయాదు ఆకట్టుకుంటారనే నమ్మకం ఉంది. ఈ ప్రాజెక్ట్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం.

## శ్రీలీలకి మెగాస్టార్ మహిళా దినోత్సవం స్పెషల్ సర్ప్రైజ్



లేటెస్ట్ గానే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తనతో కలిసి పని చేసిన మహిళలకు అలాగే ఇతర మహిళామణులకు తన సోషల్ మీడియా వేదికపైన శుభాకాం క్షలను తెలిపిన సంగతి తెలి సిందే. అయితే మెగా స్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో యువీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం అన్నపూర్ణ సెవెన్ ఏకర్స్‌లో శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. అదే స్టూడియోలో మరో షూటింగ్‌లో ఉన్న శ్రీలీలకు ఈ విషయం తెలిసి తనెంతగానో అభిమానించే చిరంజీవి సమీపంలో ఉన్నారని తెలుసుకున్న శ్రీలీల విశ్వంభర సెట్స్‌కు వెళ్లి చిరంజీవిని కలిశారు.

మహిళా దినోత్సవం సందర్భంగా తనను కలిసిన శ్రీలీలకు శాలువా కప్పి సత్కరించిన దుర్గాదేవి రూపం ముద్రించిన శంఖాన్ని బహుమతిగా బహుకరించారు మెగా స్టార్ చిరంజీవి. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ప్రత్యేకమైన బహుమతిని అందుకున్న శ్రీలీల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీనితో ఈ బ్యూటిఫుల్ మూమెంట్ వైరల్ గా మారింది.

## మరోసారి ప్రయోగాత్మక స్టెప్‌తో అల్లు అర్జున్!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా ఇపుడు చేసిన భారీ చిత్రం పుష్ప 2 ది రూల్ తో పాన్ ఇండియా లెవెల్లో ఎలా షేక్ చేసాడో అందరికీ తెలిసిందే. అయితే అల్లు అర్జున్ ఫిల్మోగ్రఫీ చూసుకున్నట్టయితే తన నుంచి అనేక సినిమాలకి ఎంతో కొత్తదనం కనిపిస్తూనే ఉంటుంది. మెయిన్‌గా లుక్ పరంగా బన్నీ చాలా ప్రయోగాలు చేసాడు. ఇలా పుష్ప 2 కి కూడా ఒక డీ గ్లామర్ లుక్ లో ఫిజికల్ గా కూడా ట్రాన్స్ఫర్మ్ అయ్యి మంచి ట్రీట్ అందించాడు.

ఇలా నటన పరంగా మన స్టార్స్ లో బన్నీ ఎంతవరకు అయినా వెళ్తాడు. అయితే ఇపుడు తన నెక్స్ట్ సినిమా కోసం మళ్ళీ ఒక ప్రయోగాత్మక లుక్ ని బన్నీ సిద్ధం చేస్తున్నట్టుగా మైత్రి నిర్మాత రవి శంకర్ రివీల్ చేశారు. బన్నీ నెక్స్ట్ సినిమాలో లుక్ ఊహించని లెవెల్లో ఉంటుంది అని ఇపుడు బన్నీ ఆ లుక్ ప్రిపేర్ చేసే పనుల్లో ఉన్నారు అంటూ క్రేజీ అప్డేట్ అందించారు. ఆ లుక్ లో బన్నీ అందరికీ షాకిస్తాడు అంటూ చేసిన కామెంట్స్ ఇపుడు బన్నీ ఫ్యాన్స్ ని మరింత ఎగ్జైట్ చేస్తున్నాయి.

# ఈసారి 'ఏజెంట్' ఓటీటీ ట్రీట్ నమ్మొచ్చేమో..



అక్కినేని వారి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో అఖిల్ అక్కినేని కూడా ఒకరు. మరి అఖిల్ హీరోగా సాక్షి వైద్య హీరోయిన్ గా మన టాలీవుడ్ స్టైలిష్ దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్ లో చేసిన భారీ చిత్రం "ఏజెంట్" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఎప్పుడో 2023లో థియేటర్స్ లో వచ్చిన ఈ చిత్రం అప్పుడు నుంచి ఓటిటిలోకి రాలేదు.

అయితే ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సోనీ లివ్ వారు సొంతం చేసుకోగా అందులో కూడా చాలాసార్లు ఈ సినిమా వాయిదా పడుతూ వచ్చింది. ఇక లేటెస్ట్ గా కొత్త డేట్ అంటూ మార్చ్ 14ని కూడా ఇచ్చారు. మరి ఈ డేట్ లో ఈసారి అయినా సినిమా వస్తుందా అనే డౌట్ మళ్ళీ ఎక్కడో లేకపోలేదు.

కానీ ఈసారి మాత్రం ఏజెంట్ ఓటిటి రిలీజ్ డెఫినెట్ గా వచ్చేలానే ఉందని చెప్పాలి. ఎందుకంటే మొన్న అనౌన్సమెంట్ తర్వాత ఇపుడు సోనీ లివ్ నుంచి ఏజెంట్ రిలీజ్ పై పోస్ట్ లు కూడా కంటిన్యూ అవుతున్నాయి. సో ఈసారి మాత్రం ఏజెంట్ ఓటిటి రిలీజ్ మిస్ అయ్యేలా లేదని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి హిప్ హాప్ తమిళ సంగీతం అందించగా అనీల్ సుంకర నిర్మాణం వహించారు.




# అట్టహాసంగా ఐఫా అవార్డుల వేడుక

భారత్ సినీ పరిశ్రమలో విశేషంగా భావించే ఐఫా అవార్డులు వేడుక కనుల పండుగగా ప్రారంభమైంది. పింక్ సిటీ జైపుర్ వేదికగా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. తొలిరోజు బాలీవుడ్ సినీ తారలు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి అవార్డులు నటీనటుల్లో వృత్తిపట్ల మరింత పట్టుదల పెంచుతాయని అన్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి జరిగిన ఈవెంట్లో ఐఫా డిజిటల్ అవార్డులను ప్రదానం చేశారు. ఓటీటీలో విశేష ఆదరణ సొంతం చేసుకున్న సినిమాలు, సిరీస్లకు పురస్కారాలు అందించారు. ఓటీటీ సినిమాలకు సంబంధించి ఉత్తమ నటిగా కృతిసనన్, ఉత్తమ నటుడిగా విక్రాంత్ మస్సే విజేతలుగా నిలిచారు. ఆదివారం సాయంత్రం జరిగిన వేడుకలో చిత్ర రంగానికి సంబంధించి అవార్డులు అందజేశారు.

**విజేతలు వీరే:**

- *ఉత్తమ చిత్రం: అమర్ సింగ్ చంకీలా*
- *ఉత్తమ నటుడు: విక్రాంత్ మస్సే (సెక్టార్ 36)*
- *ఉత్తమ నటి: కృతి సనన్ (దో పత్తి)*
- *ఉత్తమ దర్శకుడు: ఇంతియాజ్ అలీ (అమర్ సింగ్ చంకీలా)*
- *ఉత్తమ సహాయ నటుడు: దీపక్ (సెక్టార్ 36)*
- *ఉత్తమ సహాయ నటి: అనుప్రియా గోయెంకా (బెర్లిన్)*
- *ఉత్తమ కథ: కనికా ధిల్లాన్ (దో పత్తి)*
- *ఉత్తమ సిరీస్: పంచాయత్ సీజన్ 3*
- *ఉత్తమ నటుడు: జితేంద్ర కుమార్ (పంచాయత్ సీజన్ 3)*
- *ఉత్తమ నటి: శ్రేయాచౌదరి (బందీశ్ బందిట్స్ సీజన్ 2)*
- *ఉత్తమ దర్శకుడు: దీపక్ కుమార్ మిశ్రా (పంచాయత్ సీజన్ 3)*
- *ఉత్తమ సహాయ నటుడు: ఫైజల్ మాలిక్ (పంచాయత్ సీజన్ 3)*
- *ఉత్తమ సహాయ నటి: సంజీదా షేక్ (హీరామండి: ది డైమండ్ బజార్)*
- *ఉత్తమ కథ: కోటా ఫ్యాక్టరీ సీజన్ 3*
- *ఉత్తమ రియాల్టీ సిరీస్: ఫ్యాబ్యులెస్ లైవ్స్ ఆఫ్ బాలీవుడ్ వైఫ్స్*
- *ఉత్తమ డాక్యుమెంటరీ ఫిల్మ్ యో యో హనీ సింగ్: ఫేమస్*